www.quicktodaynews.com
RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY
తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.
తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 169 | శనివారం, మార్చి 09 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8





## తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా

# శివరాత్రి వేడుకలు

### శివనామస్మరణతో మార్మోగిన ఆలయాలు
### నదీతీరాల్లో పుణ్యస్నానాలు..
### ఆలయాల్లో అభిషేకాలు

**హైదరాబాద్,(క్విక్ టుడే)** తెలుగు రాష్ట్రాల్లో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం తెల్లవారు జామునుంచే భక్తులు ఆలయాలకు పోటెత్తారు. శివనామస్వరంతో ఆలయాలన్నీ మార్మో గాయి. గోదావరి, కృష్ణానదుల్లో పుణ్యస్నానాలు ఆచరించి స్వామిని దర్శించుకున్నారు. ఆలయాల్లో అభిషేకాలు నిర్వహించారు. వేములవాడ, కాళేశ్వరం, వేయిస్తంభాల గుడి, రామప్ప, శ్రీశైలం, శ్రీకాళహస్తి, కోటప్పకొండ, వేములవాడ, కీసర ఆలయాలకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఓం నమశ్శివాయా అనే మంత్రాక్షరితో కీసరగుట్ట దేదీప్యమానంగా వెలిగిపోతోంది. భక్తులు ఓం నమశ్శివాయా అంటూ శివుడిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు చేపట్టారు. భక్తులు ఉదయం నుంచే శివాలయాలకు చేరుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ప్రధాన ఆలయాలకు భక్తులు పోటెత్తారు. మంత్రులు ఆయా ఆలయాల్లో పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. శివరాత్రి సందర్భంగా రాష్ట్రంలోని అన్ని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఓం నమఃశివాయ నామ స్వరణతో భక్తులు శివయ్యను దర్శించుకున్నారు.రాజరాజేశ్వర స్వామివారి దర్శనం కోసం అర్ధరాత్రి నుంచి భక్తులు బారులు తీరారు. ఆలయంలో ఆర్జిత సేవలు రద్దు చేసి భక్తులకు మహాలఘుదర్శనం కల్పిస్తున్నారు. రాజరాజేశ్వర స్వామి వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, తిరుమల తిరుపతి దేవస్థానం పట్టు వస్త్రాలు సమర్పించారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహా స్వామి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో శివరాత్రి శోభ సంతరించుకుంది. శైవక్షుత్రాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. వేయిస్తంభాల దేవాలయం, కాళేశ్వర ముక్తేశ్వర ఆలయం, కురవి వీరభద్రస్వామి, పాలకుర్తి సోమేశ్వర ఆలయాల్లో భక్తుల రద్దీ అధికంగా ఉంది. నల్లగొండ జిల్లాలోని శైవక్షేత్రాల్లో భక్తుల సందడి నెలకొంది. తెల్లవారుజాము నుంచే ఆలయాలకు భక్తులు పోటెత్తారు. చెర్వుగట్టు, పానగల్, వాడపల్లి ఆలయాల్లో భక్తుల రద్దీ నెలకొంది. నిజామాబాద్ జిల్లాలో మహా శివరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. జిల్లాలోని నీలకంఠేశ్వరాలయం, శంభునిగుడి, బోధన్ ఏకచక్రేశ్వరాలయం, ఆర్మూర్ సిద్ధులగుట్ట ఆలయాలకు భక్తులు పోటెత్తారు. శివనామ స్మరణతో శైవక్షేత్రాలు మార్మోగు తున్నాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాలకు చేరుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు. మంచిర్యాల జిల్లాలో మహా శివరాత్రి సందర్భంగా చెన్నూరు, గూడెం, లక్షెట్టిపేట, మంచిర్యాల, వేలాల గోదావరి ఘాట్ల వద్ద వేలాది మంది భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు. ధర్మపురి, బాసరలో గోదావరిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి ఆలయాల్లో దర్వనం చేసుకున్నారు. వేలాల మల్లిఖార్జునస్వామి ఆలయం, కత్తెరశాల మల్లన్న, బుగ్గ రాజరాజేశ్వర స్వామి ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. నిర్మల్ జిల్లా వ్యాప్తంగా శైవక్షేత్రాల్లో శివరాత్రి శోభ సంతరించుకుంది.

## మహిళా దినోత్సవ కానుక
# సిలిండర్‌పై వంద తగ్గించిన మోడీ



**న్యూఢిల్లీ,(క్విక్ టుడే)** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ దేశంలోని మహిళలకు భారీ కానుక ప్రకటించారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు ..మహిళా దినోత్సవ కానుకగా ఎల్పిజి సిలిండర్ల ధరలను తగ్గిస్తున్నట్లు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన ఈ ప్రకటన చేశారు.ఎల్పీజీ సిలిండర్ల ధరల్లో రూ.100 తగ్గింపు ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని ప్రభుత్వం నిర్ణయించినట్లు ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం ప్రకటించారు. సోషల్ మీడియా ప్లాట్ఫామ్ ఎక్స్ లో ప్రధాని మోదీ ఈ సమాచారాన్ని ఇచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎల్‌పీజీ సిలిండర్ల ధరను రూ. 100 తగ్గించినట్టు ప్రధాని నరేంద్ర మోదీ చేసిన ప్రకటనపై విపక్షాలు స్పందించాయి. మహిళా దినోత్సవం సందర్భంగా నారీ శక్తిని బలపరిచే క్రమంలో వంట గ్యాస్ ధరను సిలిండర్‌కు రూ. 100 చొప్పున తగ్గించాలని తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.

## రేవంత్ రెడ్డి రేసు గుర్రం కాదు.. గుడ్డి గుర్రం

### ఎమ్మెల్సీ కవిత ఘాటు విమర్శలు



**హైదరాబాద్,(క్విక్ టుడే)** రేవంత్ రెడ్డి రేసు గుర్రం కాదని.. గుడ్డి గుర్రమని ఎమ్మెల్సీ కవిత విమర్శలు చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మరోసారి విరుచుకుపడ్డారు. రేవంత్ రెడ్డి మూన్నెళ్ళ ముఖ్యమంత్రి అంటూ వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు జరుగుతున్న అన్యాయం, జీవో3ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఇందిరా పార్క్ వద్ద భారత్ జాగృతి ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా ముగిసింది.

## 36 మందితో
# కాంగ్రెస్ తొలి జాబితా విడుదల



**న్యూఢిల్లీ,(క్విక్ టుడే)** లోక్‌సభ అభ్యర్థుల తొలి జాబితాను కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. దేశ వ్యాప్తంగా 36 మందితో కూడిన జాబితా విడుదలైంది. రాహుల్ గాంధీ ప్రస్తుతం తాను ప్రాతినిధ్యం వహిస్తున్న కేరళలోని వయనాడ్ నుంచి మరోమారు పోటీ చేస్తారు. తొలిజాబితాలో ఆయన పేరును ప్రకటించారు. అలాగే తిరువనంతపురం నుంచి శశిథరూర్ మరోమారు పోటీ చేయనున్నారు. ఇకపోతే ఛత్తీస్‌ఘడ్ మాజీ సిఎం భూపేశభగేల్ ఎంపిగా పోటీచేయబోతున్నారు. తాజా జాబితాలో కర్నాటక, కేరళలోనే అత్యధిక స్థానాలను ప్రకటించారు. ఇకపోతే తెలంగాణలో మొత్తం 17 పార్లమెంట్ స్థానాలకు గానూ తొలి జాబితాలో కేవలం నాలుగు స్థానాలకు మాత్రమే అభ్యర్థులను కాంగ్రెస్ అధిష్ఠానం ప్రకటించింది. మహబూబ్‌నగర్ ఎంపీ స్థానం నుంచి చల్లా వంశీచంద్ రెడ్డి పోటీ చేస్తారని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించారు. కానీ ఈ స్థానాన్ని ప్రకటించకుండా కాంగ్రెస్ అధిష్టానం నలుగురి జాబితా ప్రకటించింది. .జహీరాబాద్ నుంచి సురేష్ షెట్కార్, నల్లగొండ నుంచి కుందూరు రఘువీర్, మహబూబాబాద్ నుంచి బలరాం నాయక్, చేవెళ్ల నుంచి సునీత మహేందర్ రెడ్డి పేర్లు జాబితాలో చోటుచేసుకున్నాయి.లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ స్పీడ్ పెంచింది. 36 మంది అభ్యర్థులతో తొలి జాబితాను విడుదల చేసింది. కర్ణాటక, కేరళ, హరియాణ, త్రిపుర, సిక్కిం, మేఘాలయ, మణిపుర్ రాష్ట్రాల్లో అభ్యర్థులను ప్రకటించింది. మహబూబ్‌నగర్ నుంచి మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీ చంద్‌రెడ్డిని పార్టీ అభ్యర్థిగా ముఖ్యమంత్రి, టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి ఇటీవల ప్రకటించినప్పటికీ, అనివార్య కారణాల వల్ల ఆ నిర్ణయాన్ని తాత్కాలికంగా నిలిపివేశారు. లోక్‌సభ ఎన్నికలకు గడువు సమీపిస్తున్న తరుణంలో ఏఐసీసీ అభ్యర్థుల జాబితాపై కసరత్తు ముమ్మరం చేసింది. ఢిల్లీలో టీపీసీసీ నేతలతో కాంగ్రెస్ సీఈసీ సమావేశం అయ్యింది. రాహుల్ గాంధీ కేరళ వాయనాడ్ నుంచి పోటీ చేస్తారని ఏఐసీసీ స్పష్టం చేసింది. ఇక మార్పు చేర్పులు పూర్తి అయ్యాక, తుది జాబితాను ప్రకటిస్తామని పార్టీ వర్గాలు వెల్లడించాయి. తెలంగాణ నుంచి 7 స్థానాలకు అభ్యర్థులు ఖరారు అయ్యినట్లు సమాచారం వచ్చినా ఎందుకనో నాలుగుసీట్లను మాత్రమే ప్రకటించారు. చేవెళ్ల నుంచి మాజీమంత్రి పి.మహేందర్ రెడ్డి భార్య సునీతా మహేందర్ రెడ్డి పేరును ప్రకటించారు. వీరిద్దరూ ఇటీవలే కాంగ్రెస్‌లో చేరారు. ఆమె జడ్పీ ఛైర్‌పర్సన్‌గా కొనసాగుతున్నారు. గురువారం ఢిల్లీ ఏఐసీసీ కార్యాలయంలో ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, జైరాం రమేష్ ఆధ్వర్యంలో తెలంగాణ కాంగ్రెస్ నేతలతో కాంగ్రెస్ సీఈసీ సమావేశం జరిగింది. కాంగ్రెస్ ఎలక్షన్ కమిటీ భేటీకి తెలంగాణ నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి హాజరయ్యారు.

## రెండ్రోజుల పాటు మద్రాస్ ఐఐటీ సమ్మిట్

### కెటిఆర్‌కు ప్రత్యేక ఆహ్వానం

**హైదరాబాద్,(క్విక్ టుడే)** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మద్రాస్ ఐఐటి ఆహ్వానం అందింది. ఐఐటీ మద్రాస్ తమ విద్య సంస్థలో జరిగే అంత్రపెన్యూరల్ సమ్మిట్ అనే కార్య క్రమంలో ప్రసంగించాల్సిందిగా కేటీఆర్‌ను ఆహ్వానించింది. అంత్రపెన్యూరల్ ఫెస్టివల్ ఈ- సమ్మిట్ లో కీలకోపన్యాసం చేయాలని కోరింది.

## నిరుద్యోగులకు
# ప్రభుత్వం శుభవార్త

### ఇక ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల
### - యూపీఎస్సీ తరహాలో నియామకాలు



**హైదరాబాద్,(క్విక్ టుడే)** తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగులకు రేవంత్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఇకపై ప్రభుత్వ ఉద్యోగాల కోసం నిరుద్యోగులు ఏళ్లకు ఏళ్లు ఎదురుచూడాల్సిన అవసరం లేకుండా ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేయనున్నారు. ఉద్యోగాల భర్తీకి యూపీఎస్సీ తరహాలో నిర్ణీత కాలవ్యవధి తో ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేయనుంది. ఇకపై ఏటా జనవరి 1వ తేదీన టీఎస్‌పీఎస్సీ, గురుకుల, పోలీసు, వైద్య నియామక బోర్డుల ఆధ్వర్యంలో జాబ్ క్యాలెండర్లు ప్రకటించాలని ప్రభుత్వం భావిస్తోంది. టీఎస్పీయస్సీ గ్రూప్-1, 2, 3, 4లతో పాటు అన్ని ప్రభుత్వ విభాగాల్లో ఉద్యోగాల ఖాళీల వివరాలను ప్రకటనలు వెలువరించడం వల్ల నిరుద్యోగులు ప్రణాళికాబద్ధంగా పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేం దుకు అవకాశం ఉంటుంది. ప్రస్తుతం టీఎస్‌పీఎస్సీ ఆధ్వర్యంలో ప్రామాణిక రాష్ట్రస్థాయి ముసాయిదా జాబ్ క్యాలెండర్‌ను సిద్ధం చేస్తున్నారు. దీన్ని త్వరలోనే ప్రభుత్వ అనుమతి కోసం పంపించనుంది. ప్రభుత్వం అనుమతి వచ్చిన వెంటనే.. ఈ ఏడాది నుంచే జాబ్ క్యాలెండర్ అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. యూపీఎస్సీ, ఎస్‌ఎస్‌సీ, కేరళ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తరహాలో ఏటా తెలంగాణలో కూడా రాష్ట్ర జాబ్ క్యాలెండర్ విధానాన్ని అమల్లోకి తీసుకువస్తామని కొత్త ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించింది.

## ఎన్నికలొచ్చినప్పుడే రాజకీయాలు..
## తర్వాత అభివృద్ధిపై దృష్టి

### పాతబస్తీ మెట్రోకు శంకుస్థాపనలో సిఎం రేవంత్



**హైదరాబాద్,(క్విక్ టుడే)** హైదరాబాద్ పాత బస్తీ మెట్రోలైన్‌కు శుక్రవారం ఫరూక్ నగర్ డిపో దగ్గర సీఎం రేవంత్ రెడ్డి భూమి పూజ చేశారు. ఎంజీ బీఎస్ నుంచి ఫలక్ నుమా వరకు మొత్తం 5.5 కిలోమీటర్ల పొడవునా 4 స్టేషన్లతో ఈ రైలు మార్గాన్ని నిర్మించనున్నారు.రూ. 2వేల కోట్ల అంచనా వ్యయంతో ఈ నిర్మాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతోంది. ఈ సం దర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఇది ఓల్డ్ సిటీ కాదు.. ఒరిజినల్ హైదరాబాద్.. అన్నారు. దీనిని అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దేందుకు ఎంతో మంది కష్టపడ్డారు.. ఆ గుర్తింపును కాపాడే బాధ్యత మా ప్రభుత్వంపై ఉందన్నారు. ఎన్నికలొచ్చినప్పుడే రాజకీయాలు.. తర్వాత అభివృద్ధిపైనే దృష్టి పెడతామన్నారు. మూడేండ్లలో ప్రాజెక్టు పూర్తయ్యేలా సర్కార్ ప్రణాళికలు సిద్ధం చేస్తుందన్నారు. హైదరాబాద్‌కు తాగునీరు తెచ్చిన ఘనత కాంగ్రెస్ ది అన్నారు . ఎంజీబీఎస్, దారుల్ షిఫా జంక్షన్, పురాణా హవేలీ, ఇత్తేబాద్ చౌక్, అలీ జాకోట్ల, మీర్ మోమిన్ దర్గా, హరిబౌలీ, శాలిబండ, షంషీర్ గంజ్, అలియా బాద్ ప్రాంతాల మీదుగా ఫలక్ నుమా వరకు ఈ మెట్రో లైన్ నిర్మాణం జరగనుంది. సాలర్ జంగ్ మ్యూజియం, చార్మినార్, శాలిబండ, ఫలక్ నుమా ఏరియాల్లో స్టేషన్లను నిర్మించనున్నారు. మతపరమైన చారిత్రక కట్టడాలకు డ్యామేజీ లేకుండా రోడ్డు విస్తరణను 100 ఫీట్లకే పరిమితం చేశారు. స్టేషన్ల వద్ద రోడ్డును 120 ఫీట్లకు విస్తరించాలని నిర్ణయించారు. ఈ లైన్ అందుబాటులోకి వస్తే చార్మినార్,సాలర్ జంగ్ మ్యూజియం వంటి చారిత్రక కట్టడాలను చూసేందుకు పర్యాటకులకు సౌకర్యంగా ఉటుంది. శంకుస్థాపన కార్యక్రమంలో సిఎం వెంట ఎంపీ అసదుద్దీన్ తదితరులు ఉన్నారు.

## నల్లగొండ పట్టణం 19వ వార్డులో క్రికెట్ పోటీలు ప్రారంభం

### మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి



**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 8 (క్విక్ టుడే) :** మహాశివరాత్రి సందర్భంగానల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి పట్టణంలోని 19 వ వార్డు, ఇంచార్జ్, పట్టణ పార్టీ కార్యదర్శి సంధినేని జనార్దన్ రావు ఆధ్వర్యంల నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను ప్రారంభించారు.. ఈ సందర్భంగా కంచర్ల మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా క్రికెట్ పోటీలు నిర్వహించడం సంతోషకరమైన విషయమని, క్రీడలు యువకులలో పట్టుదలను, మానసిక వికాసాన్ని పెంచుతాయని.. క్రికెట్ క్రీడా పోటీల నిర్వహిస్తున్న జనార్దన్ రావు ని ఈ సందర్భంగా కంచర్ల అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాసరెడ్డి తిప్పర్తి మండలం పార్టీ అధ్యక్షుడు పల్లి రెడ్డి రవీందర్ రెడ్డి ఎంపీటీసీ ఊట్కూరు సందీప్ రెడ్డి స్థానిక నాయకులు, నిమ్మనగోటి, కృష్ణయ్య, సతీష్ నిమ్మనకోటి శ్రీనివాస్ ముషం దశరథ, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను విమర్శించే స్థాయి కొండా సురేఖకు లేదు



**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 8 (క్విక్ టుడే) :**
బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శించే స్థాయి కొండా సురే లేదని బి .ఎస్.పి మహిళా కన్వీనర్ పోకల ఎలిజబెత్ విమర్శించారు.
బహుజన సమాజ్ పార్టీ జిల్లా కమిటీ, మహిళా కమిటీ ఆధ్వర్యంలో మహిళా కన్వీనర్లు గోస్కొండ కవిత కవితతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని విమర్శిస్తున్న ప్రతి ఒక్కరు ఆకునూరి మురళి విశారదన్ మహారాజ్లకుచెప్పేది ఒక్కటే మరొకసారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని విమర్శిస్తే సహించేది లేదని,ఇప్పటివరకు ఎవరైతే ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని విమర్శించిన వారు తక్షణం క్షమాపణలు చెప్పాలని లేకుంటే వారిని మేము వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కత్తుల కాన్సిరాం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ చాంద్ పాషా నియోజకవర్గ మైనార్టీకో కన్వీనర్ మహమ్మద్ రషీద్ తదితరులు పాల్గొన్నారు

## ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా పారిశుధ్య మహిళ కార్మికులకు సన్మానం

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 8 (క్విక్ టుడే) :** ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా క్లీన్ హోమ్ - గ్రీన్ హోమ్ ప్రోగ్రాం ఆర్గనైజర్ ఆదిమల్ల మణిరాజు ఆధ్వర్యంలో48వ వార్డ్ కౌన్సిల ర్ యామ కవితా దయాకర్ సహకారంతో వార్డులో పనిచేయుచున్న మహిళ పారిశుధ్య కార్మికు లకు వార్డులోని మహిళా మణులకు గొప్ప సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి, 30 మంది



మహిళలను ఘనంగా సన్మానించనైనది. ఈ సందర్భంగా 48 వ వార్డు కౌన్సార్ కవిత దయాకర్ గారు మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, స్త్రీ లేనిదే మానవ జీవితం లేదు స్త్రీ అమ్మగా, చెల్లిగా, భార్యగా, వారి ప్రేమను పంచుతూ కుటుంబము మరియు ఆదర్శవంతమైన సమాజంమును నిర్మించుటలో ప్రముఖ పాత్ర పోషించేదే స్త్రీ అలాంటి గొప్ప వ్యక్తిత్వం ఉన్నటువంటి స్త్రీని మనం గొప్పగా గౌరవించుకొని సన్మానించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది ఆ క్రమంలోనే ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా అదిమల్ల మణిరాజు సారధ్యంలో మా 48వ వార్డులోని పారిద్య కార్మికులను, ఇతర మహిళలను గొప్పగా సన్మానించనైనది. అలాగే అదిమల్ల. మణిరాజు మాట్లాడుతూ సృష్టిలో సగభాగం స్త్రీ అయినప్పటికిని పూర్వం పురుషాధిక్య సమాజంలో అణచివేయబడ్డప్పటికిని విద్యా అవకాశాలను వినియోగించుకొని గొప్పగా ఎదిగి అన్ని రంగాలలో వారి ప్రతిభను చాటుతూ దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించుచున్నటువంటి మహిళా మణులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను ఈ సందర్భంగా వారి సేవలను గుర్తించి వారిని గొప్పగా సన్మానించడం నా అదృష్టంగా భావిస్తున్నాను. వీరితోపాటు మా అమ్మను కూడా సన్మానించుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను. ఈ కార్యక్రమంలో పారిశుధ్య మహిళా కార్మికులు, అంగన్వాడీ టీచర్లు ఆయాలు, ఆశా వర్కర్లు, వార్డులోని మహిళామణులు పాల్గొన్నారు.

## శ్రీశైలం సొరంగం, బ్రాహ్మణ వెల్లంల

# ప్రాజెక్టులను పూర్తి చేయడమే లక్ష్యం

**గత ప్రభుత్వం ప్రాజెక్టుల పేరుతో దోపిడీకి పాల్పడింది**
**గొర్రెల స్కీమ్.. అతి పెద్ద స్కామ్**
**యాదవులు కట్టిన డీడీలంతా వాపస్ తీసుకోండి**
**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**





**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 8 (క్విక్ టుడే) :** శ్రీశైలం సొరంగం, బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టులను పూర్తి చేయడమే తన ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం నల్గొండ మండలం గుండ్లపల్లి గ్రామంలో రూ.50 కోట్లతో నల్లగొండ-కురంపల్లి రోడ్డు విస్తరణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ శ్రీశైలం సొరంగం, బ్రాహ్మణవెల్లంల ప్రాజెక్టులను పూర్తి చేస్తేనే తన కల నెరవేరుతుందని అన్నారు. ఈ ప్రాజెక్టులను పూర్తి చేయడం ద్వారా జిల్లాలో తాగు, సాగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఈ ప్రాజెక్టులపై నిర్లక్ష్యం వహించడంతోనే రైతులు ఇప్పుడు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. మల్లన్న సాగర్,కాళేశ్వరం ప్రాజెక్టుల పేరుతో కెసిఆర్ ప్రభుత్వం మన కడుపు కొట్టిందని అన్నారు. పనికిరాని ప్రాజెక్టులకు లక్షల కోట్లు ఖర్చు చేశారని విమర్శించారు. కెసిఆర్ ప్రభుత్వం ప్రాజెక్టుల పేరుతో పెద్ద ఎత్తున దోపిడీకి పాల్పడిందని ధ్వజమెత్తారు. దీంతో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన అభివృద్ధికి నోచుకోలేదని, అస్తవ్యస్తంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కెసిఆర్ ఆంధ్రాలో రోజా ఇంటికి పోయి చాపల పులుసు తిని రాయలసీమను రత్నాలసీమగా మారుస్తానని, జగన్ ఇంటికి వెళ్లి శ్రీశైలం నీటిని ఆంధ్రకు తరలించుకుపోయే విధంగా చేశాడని విమర్శించారు. మూడేళ్లలో శ్రీశైలం సొరంగ మార్గాన్ని పూర్తి చేయిస్తానని అన్నారు. బ్రాహ్మణవెల్లంల ప్రాజెక్టును కూడా పూర్తిచేసి నల్గొండ నియోజకవర్గాన్ని సస్యశ్యామలంగా మారుస్తానని పేర్కొన్నారు. తనకున్న రెండు కళ్ళలో నల్గొండ నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తానని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు. బిఆర్ఎస్ పాలనలో కట్టిన ప్రాజెక్టులు నాణ్యతగా లేవని ధ్వజమెత్తారు. ప్రాజెక్టులను ఆంధ్ర కాంట్రాక్టర్లకు కట్టబెట్టి తెలంగాణ ప్రభుత్వం దోపిడీకి పాల్పడిందని విమర్శించారు. నల్గొండ జిల్లాలో ప్రాజెక్టులను పూర్తి చేయించడంతో పాటు కాలువలకు లైనింగ్ కూడా వేయిస్తానని మంత్రి స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాలతో పాటు రోడ్లన్నింటిని బాగు చేయిస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికే ఆరు గ్యారంటీలలో నాలుగింటిని అమలు చేయడం జరిగిందని తెలిపారు. మిగిలిన వాటిని కూడా అమలు చేసి తీరుతామని పేర్కొన్నారు.

తమ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తామని పేర్కొన్నారు. గొర్రెల స్కీం పెద్ద స్కామ్ అని మంత్రి ఈ సందర్భంగా అభివర్ణించారు. గొర్రెల స్కీంతో గత ప్రభుత్వంలో మంత్రులు, ఎమ్మెల్యేలు,అధికారులు బాగుపడ్డారని తెలిపారు. యాదవులంతా గొర్రెల కోసం కట్టిన డీడీలంతా వాపస్ తీసుకోవాలని కోరారు. గొర్రెల స్కీమ్ లో జరిగిన అవినీతిపై ఇప్పటికే విచారణ చేపట్టడం జరిగిందని.. బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, జెడ్పీటిసి వంగూరి లక్ష్మయ్య, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, ఆర్ అండ్ బి అధికారులు స్థానిక కాంగ్రెస్ నాయకులు కన్సస్ శంకర్ సహదేవులు జెకె రాజు తదితరులు పాల్గొన్నారు.

## గుండాల మండలంలో ఘనంగా మహా శివరాత్రి వేడుకలు



**గుండాల, క్విక్ టుడే :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల పరిధిలోని పలు గ్రామాల్లో మహాశివరాత్రి పురస్కరించుని ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని బండ కొత్తపల్లి, పెద్ద ప డి శాల, తుర్కలశాపురం, గుండాల, వెల్మజాల, సుద్దాల, అనం తా రం గ్రామాలలో ఉన్న శివాలయాల్లో భక్తులు బారులు తీరి పూజలు నిర్వహించారు. ఉపవాసం ఉన్న భక్తులు శ్రీ కాశీ అన్నపూర్ణ విశ్వేశ్వర స్వామి ఆలయంలో గోత్రనామాలు, అర్చనలు నిర్వహించి అనంతరం స్వామివారి కల్యాణంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆలయాలను రంగురంగుల విద్యుద్దీపాలతో అలంకరించి పండుగ వాతావరణం కల్పించే విధంగా ఘనంగా ఏర్పాట్లు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూజారులు కొల్లవవజ్జుల శ్రీనివాస్ శర్మ, రమేష్ శర్మ, శిల్పోజు లింగమూర్తి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి అనస్థీషియా డాక్టర్ సుజాతను ఘనంగా సన్మానించిన షేక్ షహనాజ్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, క్విక్ టుడే :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అశ్వాపురం మండలానికి చెందిన ఆరిఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమం నిర్వాహకులు షేక్ షహనాజ్ గురువారం తన సామాజిక సేవా కార్యకర్తలతో కలిసి కొత్తగూడెం సింగరేణి మెయిన్ హాస్పిటల్లో చీఫ్ మెడికల్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ పి సుజాతను పుష్పగుచ్ఛం, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఆమెకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూవైద్య వృత్తిని చేపట్టి సింగరేణి హాస్పిటల్స్ లో అనస్తీషియన్ గా సమర్థవంతంగా విధులు నిర్వహించి నేడు సింగరేణి మెయిన్ హాస్పిటల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ గా కత్తి మీద సాము లాంటి బాధ్యతలు నిర్వహిస్తూ, సింగరేణి వైద్యశాలల్లో మెరుగైన వైద్యానికి చర్యలు చేపడుతూనే పని ఒత్తిడిలో సైతం అందర్నీ నవ్వుతూ పలకరించే సుజాత మేడం ఎంతో మంది నారీ మణులకు ప్రత్యేకించి తమలాంటి వర్ధమాన స్వచ్ఛంద సేవా నిర్వహకులకు స్ఫూర్తిదాయకంగా నిలిచారని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు సయ్యద్ జమేలా బేగం, మచ్చ కళ్యాణి, కాటబోయిన మానస తదితరులు పాల్గొన్నారు.







జన్మదిన, వివాహ
పదవీ విరమణ
శుభాకాంక్షలు

ఉద్యోగం, వ్యాపారం
రియల్ ఎస్టేట్
బహిరంగ ప్రకటనలు

జయంతి, వర్ధంతి
శ్రద్ధాంజలి, నిర్యాణము
అన్ని రకాల ప్రకటనల కోసం సంప్రదించండి
88864 60073
81259 72476

# రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

**మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలు**

**ఆధ్యాత్మికం, ఆర్కియాలజీ పరంగా పానగల్ పచ్చల, ఛాయా సోమేశ్వరాలయాల ప్రత్యేకత**

**రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**







**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 8 (క్విక్ టుడే) :** తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండేలా మహేశ్వరుడిని కోరుకున్నట్లు దీవించాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మంత్రి నల్లగొండ జిల్లా ప్రజలకు, రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. మహాశివరాత్రి సందర్భంగా శుక్రవారం అయన నల్లగొండ పట్టణం లోని పానగల్ పచ్చల సోమేశ్వరాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజలు నిర్వహించేందుకు వచ్చిన రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కి ఆలయ చైర్మన్, ప్రధాన అర్చకులు పూర్ణకుంభం తో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి ఆలయంలో అభిషేకం తో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అర్చకులు మంత్రికి వేద ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, భారతదేశంలోనే ఆధ్యాత్మికపరంగా, ఆర్కియాలజీ పరంగా ప్రత్యేకమైన దేవాలయాలు నల్లగొండలోని పచ్చల సోమేశ్వరాలయం, ఛాయా సోమేశ్వరాలయాలు విలసిల్లుతున్నాయన్నారు. ఛాయా సోమేశ్వరాలయాన్ని దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది ఆర్కేయాలజీ నిపుణులు వచ్చి పరిశీలించారన్నారు. ఇంతటి మహత్యం కలిగిన ఈ ఆలయాలలో పూజలు జరపడం చాలా సంతోషంగా ఉందన్నారు. వచ్చే సంవత్సరం శివరాత్రి నాటికి ఈ ఆలయాలన్ని మరింత అభివృద్ధి చేస్తామని, శివరాత్రి పర్వదినం రోజునే అంతర్జాతీయ మహిళా దినోత్సవం సైతం రావడం చాలా సంతోషమని తెలిపారు.

సమాజంలోని మహిళలు అన్ని రంగాలలో ముందుకు వచ్చి అభివృద్ధి చెందాలని,తమది మహిళల సంక్షేమం కోరే ప్రభుత్వమని, ఆర్టీసీ బస్సులలో మహిళలు ఉచితంగా ప్రయాణించే సౌకర్యాన్ని కల్పించామని,మహిళలు ఉచిత బస్సులో ప్రయాణించి ఆలయాలను సందర్శించుకోవడం చాలా సంతోషం కలిగిస్తున్నదని అన్నారు. ఇప్పటికే మహిళలకు రూ.500 లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల లోపు ఉన్నవారికి ఉచితంగా విద్యుత్ ఇస్తున్నామని తెలిపారు.

త్వరలోనే మహిళల పేరు మీద ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయబోతున్నామని తెలిపారు. ప్రతి మహిళకు, మహిళా సంఘాలకు ఆర్థిక పరిపుష్టి కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మంత్రితోపాటు, నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, ఆలయ చైర్మన్ సూర మహేష్, స్థానిక కౌన్సిలర్ ఆలకుంట్ల రాజేశ్వరి మోహన్ బాబు,పలువురు కౌన్సిలర్లు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

# వాడపల్లి శివాలయంలో మండలి చైర్మన్ ప్రత్యేక పూజలు

**వాడపల్లి శివాలయంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు**





**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 8 (క్విక్ టుడే) :** మహాశివరాత్రి పండుగ సందర్భంగా దామరచర్ల మండలం వాడపల్లి శివాలయాన్ని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సందర్శించారు. శ్రీ రామలింగేశ్వర స్వామి వారి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు . ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఆ భగవంతుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. రానున్న వర్షాకాలంలో వానలు సంవృద్ధిగా పడి పంటలు సంవృద్ధిగా పండాలని ఆయన ఆకాంక్షించారు. ప్రతి సంవత్సరం మహాశివరాత్రి రోజున వాడపల్లి దేవాలయాన్ని దర్శించుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు , మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి , దామరచర్ల జడ్పిటీసీ లలిత హాథీరామ్ , ఎంపిటిసిలు సైదిరెడ్డి, అనంతలక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నేతలు యామ దయాకర్, గోపాల్ రెడ్డి, వెంకటేశ్వర రావు , హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ పట్టణంలో రూ. 326 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**700 కోట్లతో పట్టణంలో బైపాస్ రోడ్ల నిర్మాణం**

**హౌసింగ్ బోర్డ్ వెనుక పేదవారికి ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తాం**

**రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**





**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 8 (క్విక్ టుడే) :**

నల్లగొండ పట్టణంలో 326 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులను చేపట్టినట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. శుక్రవారం అయన మహాశివరాత్రి సందర్భంగా నల్లగొండ పట్టణ సమీపంలోని ఛాయా సోమేశ్వరాలయం, పచ్చల సోమేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు .అనంతరం నల్లగొండ పట్టణంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. హౌసింగ్ బోర్డు వెనక పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని తెలిపారు. నల్గొండ పట్టణంలో 326 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని,నల్గొండ చుట్టూ 700 కోట్ల రూపాయల వ్యయంతో బైపాస్ రోడ్డు నిర్మాణానికి వచ్చే నెలలోనే టెండర్లు పిలువనున్నట్లు వెల్లడించారు.ముషంపల్లి డబల్ రోడ్డు కు 100 కోట్ల రూపాయలు ఇప్పటికే కేటాయించామని, యువతకు ఉపాధి కల్పనలో భాగంగా మహాత్మా గాంధీ యూనివర్సిటీలో 6000 మంది విద్యార్థులతో జాబ్ మేళ నిర్వహించామన్నారు.రాబోయే రెండు నెలల్లో మరొక జాబ్ మేళా నిర్వహిస్తామని,స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ని ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. ఎస్ ఎల్ బి సి కాల్వ లైనింగ్ పనులను చేస్తున్నామని, సొరంగ మార్గం పనులు పూర్తి చేయడాని నిధులను మంజూరు చేయించామని, త్వరలోనే ఆ పనులు చేపట్టబోతున్నట్లు మంత్రి తెలిపారు. నల్లగొండ పట్టణంలోని కోమటిరెడ్డి ప్రతిక్ రెడ్డి మెమోరియల్ జూనియర్ కళాశాల వద్ద జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో నిరుపేదలకు సబ్సిడీ భోజన పథకం అన్నపూర్ణ క్యాంటీన్లను ప్రారంభించారు. హరే కృష్ణ మూమెంట్ ఫౌండేషన్ మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిరుపేదల కు సబ్సిడీ భోజన పథకాన్ని నిర్వహిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్,నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్,పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# మణుగూరు స్వయంభు శివాలయంలో పోటెత్తిన భక్తులు

**తెల్లవారుజాము నుంచే క్యూ లైన్ లో నిలుచున్న శివ భక్తులు**





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, క్విక్ టుడే :** మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా శివ నామ స్మరణతో శివాలయాలలో తెల్లవారుజాము నుంచే అశేష భక్త జనావళితో మార్మోగుతున్నాయి. మణుగూరు మండలంలోని శివలింగపురం గ్రామానికి చెందిన స్వయంభు నీలకంఠేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారికి భక్తులు స్వామివారిని దర్శించుకోవడం కోసం క్యూ లైన్ లో గంటల కొద్ది నిల్చుని శివనామ స్మరణ చేస్తూ స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు రామచంద్ర మూర్తి, అద్వైత్ వేదమంత్రోచ్ఛరణలు చదువుతూ నీలకంఠేశ్వర స్వామికి పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన ఉపవాస దీక్షలతో ఉన్న భక్తులు ప్రత్యేకంగా పూజలు చేశారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం, ఉత్సవ కమిటీ సభ్యులు షామియానాలు ఏర్పాటు చేశారు. శివరాత్రి ఉత్సవంలో భాగంగా భక్తుల ఆరోగ్యరీత్యా వైద్య శిబిరం, ఏర్పాటు చేశారు. అలాగే ఎండ వేడిమికి భక్తుల కోసం చల్లటి మజ్జిగను మణుగూరుకు చెందిన వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.

# హర హర మహాదేవ.. శంభో శంకర

**ఛాయా సోమేశ్వర ఆలయంలో పోటెత్తిన భక్తులు**

**జాగరణ, ఉపవాస దీక్షతో శివనామస్మరణలు**







**నల్లగొండ జిల్లా ప్రతినిధి. మార్చి 8.(క్విక్ టుడే) :** రాష్ట్ర రోడ్డు భవనాల మరియు సినిమాటోగ్రఫీ శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా జడ్జ్ నాగరాజు , మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా జిల్లా కేంద్రం పానగల్లులోని ఛాయా సోమేశ్వర ఆలయంలో శివరాత్రి వేడుకలు భక్తుల కోలాహలం, వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య అత్యంత వైభవంగా జరిగాయి. హర హర మహాదేవ శంభో శంకర.. ఓం నమశ్శివాయ... శంభో... శివ శంభో అనే నినాదాలతో జాగరణ, ఉపవాస దీక్షలలో క్యూ లైన్ లో అత్యంత భక్తి శ్రద్ధలతో భక్తులు శివలింగాన్ని దర్శించుకుని స్వామి కృపకు పాత్రులు అయ్యారు. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఛాయా సోమేశ్వర ఆలయంలో ఉదయం 3 గంటల 30 నిమిషాలకు పార్థివలింగ ప్రతిష్టాపన మరియు మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం వేద పండితుల సమక్షంలో నిర్వహించారు. మూలవిరాట్కు అభిషేకం నిర్వహించి ప్రత్యేక అలంకరణలో ఉంచారు. ఉదయం 4 గంటల నుండి ఆత్మలింగానికి నిరంతరాయంగా అభిషేకంలు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రత్యేక క్యూ లైన్లు, ఉచిత ప్రసాద వితరణ, మంచినీటి సదుపాయం, ఏర్పాటు చేశారు. న్యూస్ స్కూల్ విద్యార్థుల కోలాటం, సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరింప చేశాయి. రాష్ట్ర రోడ్లు భవనాల, సినిమాటోగ్రాఫ్ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ తోపాటు అధికారులు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ పురాతన దేవాలయాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, మున్ముందు దేవాలయ అభివృద్ధికి విశేష కృషి చేసి భక్తులకు అన్ని రకాల సౌకర్యాల ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. గత 20 సంవత్సరాల నుండి ఆలయ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న గంట్ల అనంతరెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలు సుభిక్షంగా సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రజాప్రతినిధులను, అధికారులను ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గంట్ల అనంతరెడ్డి శాలువాలతో సత్కరించి వేద బ్రాహ్మణులచే ఆశీర్వచనం అందించారు. గత సంవత్సరం కంటే ఏర్పాట్లు అత్యంత అద్భుతంగా అంగరంగ వైభవంగా ఉన్నాయని భక్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గంట్ల అనంతరెడ్డి మాట్లాడుతూ అందరి కృషి వల్లనే ఇటువంటి కార్యక్రమాలన్నీ దిగ్విజయపరుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన అధికారులకు, ప్రజాప్రతినిధులకు, బస్సులు ఉచితంగా నడిపి భక్తులకు సేవలు అందించిన ట్రస్మా నాయకులకు, రుద్రసేన వాలంటీర్స్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. స్వామివారిని దర్శించుకున్న వారిలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగొని రమేష్ గౌడ్, స్థానిక కౌన్సిలర్స్ బుర్రి రజిత యాదయ్య, ఏ. రాజేశ్వరి మోహన్ బాబు, ఆలయ కమిటీ సభ్యులు హరిబాబు, శేఖర్ రెడ్డి, రవి, శ్రీనివాస్ శర్మ, కృష్ణమోహన్, వెంకట్, ఆలయ అర్చకులు ఉదయ్ కుమార్, అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

**మహాశివరాత్రి పురస్కరించుకొని మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ప్రత్యేక పూజలు**



**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 8 (క్విక్ టుడే) :**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి నియోజకవర్గంలోని పలు శివాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం మహాశివరాత్రి సందర్భంగా.. పరమ పవిత్రమైన లింగోద్భవ కాలంలో.. తమ కుటుంబ సభ్యులతో కలిసి ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన.. పానగల్ ఛాయా సోమేశ్వరాలయంలో మహా రుద్రాభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. తిప్పర్తి మండలం రామలింగాలగూడెం మార్కండేయ స్వామి దేవాలయంలోనూ, పానగల్ పచ్చల సోమేశ్వరా లయంలోనూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిప్పర్తి మండలం మామిడాల లో జరిగే శంభు లింగేశ్వర స్వామి కల్యాణోత్సవంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కంచర్ల భూపాలరెడ్డి మాట్లాడుతూ.. లయకారుడైన శివుడిని ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని ఆ పరమశివుని వేడుకొన్నట్టు తెలియజేశారు.

నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, తిప్పర్తి మాజీ జడ్పిటిసి తండు సైదులు గౌడ్, పట్టణ పార్టీ అధ్యక్షుడు భువనగిరి దేవేందర్, తిప్పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పల్ రెడ్డి రవీందర్ రెడ్డి, రావుల శ్రీనివాస్ రెడ్డి, మెరుగు గోపి పట్టణ పార్టీ కార్యదర్శి సందినేని జనార్ధన్ రావు, పచ్చల సోమేశ్వరాలయ చైర్మన్ సూర మహేష్, పెరిక యాదయ్య, రాములు, ఎంపీటీసీ ఊట్కూరు సందీప్ రెడ్డి, కందుల లక్ష్మయ్య, వనపర్తి జ్యోతి, వనపర్తి నాగేశ్వరరావు, కొమ్ముగిరి తదితరులు వెంట ఉన్నారు.

## విషాదం : శ్రీరాంసాగర్ జలాశయంలో ముగ్గురు యువకులు గల్లంతు



**నిజామాబాద్ :** పండుగపూట నిజా మాబాద్ జిల్లాలో తీవ్ర విషా దం చోటు చేసు కుంది. శ్రీరా ంసాగర్ జలా శయంలో పడి ముగ్గురు యువకులు గల్లం తయ్యారు. ఈ విషాదకర సంఘటన మెండోర మండలంలోని ఎస్సారెస్పీ లక్ష్మీ కాలువ హెడ్‌రెగ్యులేటర్ వద్ద శుక్రవారం చోటు చేసుకుంది.గమనించిన స్థానికులు అధికారులకు సమాచారమిచ్చారు. స్థానికులు, అధికారులు సంయుక్తంగా గాలింపు చర్యలు చేపట్టారు. గల్లంతైన యువకులు సాయినాథ్, లోకేష్, మున్నాను జక్రాన్‌పల్లి మండలం గున్యా తండా వాసులుగా గుర్తించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఎంపీసీబీ చీఫ్‌గా శివసేన నేత కుమారుడి నియామకం



**హైదరాబాద్ :**మాజీ మంత్రి, శివసేన నేత రాందాస్ కదం కుమారుడు సిద్ధేష్ కదం మహారాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి (ఎంపీసీబీ)చైర్మన్‌గా నియమితులయ్యారు. ఏఎల్ జర్హాద్ స్థానంలో సిద్ధేష్ కదం ఈ బాధ్యతలు చేపడతారని మహా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఎలాంటి కారణం లేకుండా దీర్ఘకాలంగా విధులకు దూరంగా ఉండటంతో జర్హాద్‌పై మహారాష్ట్ర ప్రభుత్వం వేటు వేసింది. 2021 సెప్టెంబర్‌లో ఎంపీసీబీ చీఫ్‌గా జర్హాద్ నియమి ంతులయ్యారు. సిద్ధేష్ కదం సోదరుడు యోగేష్ కదం దపోలి నుంచి ఎమ్మెల్యేగా వ్యవ హరిస్తున్నారు.సీఎం ఏక్‌నాథ్ షిండే సారథ్యంలోని శివసేనలో చురుకుగా పనిచేస్తున్నారు. రాం దాస్ కదంను బుజ్జగించే క్రమంలోనే సిద్ధేష్ కదంకు కీలక పదవి కట్టబెట్టినట్టు చెబుతున్నారు. కాగా, ఎంపీసీబీ చీఫ్ నియామకానికి ప్రతిపాదిత అభ్యర్థులకు పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన వ్యవహారంలో పాతికేండ్ల అనుభవం ఉండాలని అర్హతా నియమాల్లో పొందుపరిచారు.

## ట్రైబల్ యూనివర్సిటీ తాత్కాలిక క్యాంపస్ ప్రారంభోత్సవంలో అధికారుల నిర్లక్ష్యం..




**ములుగు :** ములుగు జిల్లా జకారంలోని యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో సమ్మక్క సారక్క ట్రైబల్ యూనివర్సిటీ తాత్కాలిక క్యాంపస్ ప్రారంభోత్సవంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ యంత్రాంగం ప్రోటోకాల్ మరిచింది. ప్రారంభ శిలాఫలకంలో మహబూబాబాద్ ఎంపీ కవిత పేరును మరిచారు.

శిలాఫలకంపై స్థానిక ఎంపీగా తన పేరు లేకపోవడంపై మాలోతు కవిత తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.ములుగు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతితో పాటు ములుగు జడ్పీటీసీ, ఎంపీలలకు కూడా చేదు అనుభవం ఎదురైంది. వారి పేర్లు కూడా శిలాఫలకంపై లేవు. దీంతో అధికారులపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు పొం గులేటి శ్రీనివాస్ రెడ్డి, ధనసరి అనసూయతో పాటు జిల్లా అధికారుల పేర్లు మాత్రమే శిలాఫలకంపై ఉన్నాయి.

## ఆప్ లోక్‌సభ ఎన్నికల ప్రచారం షురూ.. ప్రారంభించిన కేజ్రీవాల్



**హైదరాబాద్ :**'ఆమ్ ఆద్మీ పార్టీ లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టుంది. డీడీయూ మా ర్గ్‌లోని ఆప్ ప్రధాన కార్యాలయంలో శుక్రవా రం జరిగిన కార్యక్రమంలో.. పార్టీ కన్వీ నర్, ఢిల్లీ సీఎం అర్వింద్ కేజ్రీవాల్ ప్రచారాన్ని ప్రారంభించారు. పంజాబ్ సీఎం భగవంత్ మాన్, పార్టీ నేతలు, కార్యకర్తలు ఈ కార్యక్ర మంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేజ్రీవాల్ మాట్లాడుతూ.. ఢిల్లీ ప్రజలంతా తన కుటుంబ సభ్యులనీ, అందరం ప్రజాసేవకు అంకితమై పని చేస్తున్నామని చెప్పారు. పార్లమెంటులో బలపడటం ద్వారా ఢిల్లీ ప్రజల అభ్యుదయానికి మరింత పాటుపడగలమని, అందుకోసం పట్టుదలగా పనిచేయాలని కార్యకర్తలకు కేజ్రీవాల్ దిశానిర్దేశం చేశారు.కాగా, ఇండియా కూటమిలో భాగస్వామ్య పార్టీ అయిన ఆప్ ఇప్పటికే ఢిల్లీ, గుజరాత్, హర్యానాలో కాంగ్రెస్‌తో పొత్తులు ఖరారు చేసుకుంది.

పొత్తులో భాగంగా ఢిల్లీలోని 7 లోక్‌సభ స్థానాల్లో 4 స్థానాల్లో ఆప్, 3 స్థానాల్లో కాంగ్రెస్ పోటీ చేస్తున్నాయి. కాంగ్రెస్ పొత్తుతో గుజరాత్‌లోని బరూచ్, జామ్‌నగర్, హర్యానాలోని కురుక్షేత్ర నుంచి ఆప్ పోటీ చేస్తోంది.అయితే పంజాబ్‌లో ఆప్ ఎవరితో పొత్తు లేకుండా పోటీ చేస్తోంది. అసోంలోని గువాహటి, డిబ్రూగఢ్, సోనిపట్ లోక్‌సభ నియోజకవర్గాలకు కూడా ఆప్ తమ అభ్యర్థులను ప్రకటించింది. 18వ లోక్‌సభకు ఏప్రిల్-మే నెలల్లో ఎన్నికలు జరగనున్నాయి. 17వ లోక్‌సభ గడవు మే నెలాఖరుతో ముగియనుంది.

## గొడ్డలితో నరికి చంపి మృతదేహాన్ని బావిలో పడేసి.. జగిత్యాలలో యువకుడి దారుణ హత్య



**హైదరాబాద్ :** జగిత్యాల జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. గొడ్డలితో నరికి ఓ యువకుడిని హతమార్చారు. ఈ విషాదకర సంఘటన రాయికల్ మండలం తాట్లవాయి గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. నాగెల్లి సురేష్24) అనే యువకుడిని గుర్తు తెలియని దుండగులు గొడ్డలితో నరికి చంపారు.మృతదేహాన్ని వ్యవసాయ బావిలో పడేశారు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు.

# ఎన్ని అబద్ధాలు ప్రచారం చేసినా..

## హైదరాబాద్ అభివృద్ధిలో కేటీఆర్ పాత్రను చరిత్ర నుంచి తుడిచివేయలేరు

### : మన్నె క్రిశాంక్

**హైదరాబాద్ :**పాట్నీ-తూంకుంట మధ్య ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి శంకుస్థాపన సమయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం, కేటీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ మండిపడ్డారు. మినిమం నాలెడ్జ్ కూడా లేకుండా.. కేవలం ప్రచారం కోసమే రేవంత్ రెడ్డి ఎలివేటెడ్ కారిడార్‌కు శంకుస్థాపన చేశారని విమర్శించారు. రక్షణ శాఖ భూములను సాధించడంలో రేవంత్ రెడ్డి పాత్ర శూన్యమని అన్నారు. శ్రమ కేటీఆర్‌ది.. ప్రచారం ఏమో రేవంత్ రెడ్డిది అని విమర్శించారు. తెలంగాణ భవన్‌లో శుక్రవారం నిర్వహించిన మీడియా సమా వేశంలో మన్నె క్రిశాంక్ మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.రేవంత్ రెడ్డికి అవగాహన లేదుజూబ్లీహిల్స్ నుంచి శామీర్‌పేట వరకు, మేడ్చల్ హైవేలో స్కైవే లతో పాటు నగరంలో ట్రాఫిక్ సమస్యలను తగ్గించేందుకు కేసీ ఆర్ ప్రభుత్వం ఎస్ఆర్‌డీపీ ప్రాజెక్టును ప్రతిష్ఠాత్మకంగా చేపట్టి ందని మన్నె క్రిశాంక్ గుర్తు చేశారు. ఎస్ఆర్‌డీపీలో భాగంగా 48 ప్రాజెక్టులు టేకోవర్ చేస్తే.. అందులో కేసీఆర్ పదవీ కాలం పూర్తయ్యేసరికి 36 ప్రాజెక్టులను పూర్తి చేశామని తెలిపారు. బాలానగర్ ఫ్లైఓవర్, కొత్తగూడ ఫ్లైఓవర్, ఎల్బీనగర్ ఫ్లైఓవర్, ఆనంద్‌బాగ్ లేన్, నాగోలు ఫ్లైఓవర్, కామినేని ఫ్లైఓవర్, అండర్‌పాస్‌లు, మైండ్‌స్పేస్ జంక్షన్, బయో డైవర్సిటీ ఇలా దాదాపు 36 ప్రాజెక్టులను ఎస్ఆర్డీపీలో భాగంగా కేసీఆర్ ప్రభుత్వంలో పూర్తి చేయడం జరిగిందని అన్నారు. ఈ ప్రాజె క్టుల్లో భాగంగా రక్షణ స్థలాలు ఉన్న కంటోన్మెంట్ ఏరియా చిక్కుముడిగా మిగిలిందన్నారు. కంటోన్మెంట్ భూముల విషయంలో కేసీఆర్ ప్రభుత్వ హయాంలో అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవ తీసుకుని పదే పదే రక్షణ శాఖ మంత్రులు, అధికారులను కలిసి.. వారి భూములను హెచ్ఎండీఏకు కేటాయించేలా కృషి చేశారని తెలిపారు. దీనికోసం సుష్మా స్వరాజ్, అరుణ్ జైట్లీ, మనోహర్ పారికర్, నిర్మలా సీతారామన్, రాజ్‌నాథ్ ఇలా ఎంతోమంది రక్షణ మంత్రులను కలిసి స్కైవేల నిర్మాణం కోసం రక్షణ శాఖ భూములను ఇవ్వాలని విజ్ఞప్తి చేశారని గుర్తు చేశారు. కానీ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టిన రేవంత్ రెడ్డి మాత్రం కేటీఆర్ పాత్ర లేదని దుష్ప్రచారం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు రేవంత్ రెడ్డికే దీనిపై అవగాహన లేదని అన్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్ల కోసమే శంకుస్థాపనరక్షణ శాఖ భూములను తెలంగాణ ప్రభుత్వానికి కేటాయించడంలో అసలు రేవంత్ రెడ్డి పాత్రే లేదని క్రిశాంక్ స్పష్టం చేశారు. అందుకు ఆధారాలు కూడా ఉన్నాయని చెప్పారు. ఈ మేరకు రక్షణ శాఖ భూములను రాష్ట్రానికి అప్పగిస్తూ కేంద్రం జారీ చేసిన ఉత్తర్వులను చూపించారు. అందులో రక్షణ మంత్రిత్వ శాఖకు 750 కోట్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, హెచ్ఎండీఏ ఇవ్వాలని.. అలాగే ఐడెంటిఫై చేసిన భూములకు




సమానమైన ల్యాండ్స్‌ను రక్షణ శాఖకు అప్పగించాలని ఆ ఉత్తర్వుల్లో ఉందని పేర్కొన్నారు. దీని వెనుక చాలా ఎక్సర్‌సైజ్ ఉందని.. కేటీఆర్ నేతృత్వంలో మున్సిపల్ శాఖ అధికారులు ఈ అధ్యయనం చేసి కేంద్రానికి పంపించారని తెలిపారు. ఇందులో ఎన్ని ల్యాండ్స్ ఐడెంటిఫై చేశారు. అసలు ఏ ల్యాండ్ ఎక్కడ ఉంది? అందులో ఏది ఏ1 డిఫెన్స్ ల్యాండ్? ఏది బీ1 డిఫెన్స్ ల్యాండ్? ఏది బీ2 డిఫెన్స్ ల్యాండ్ అనే కనీస అవగాహన కూడా రేవంత్ రెడ్డికి లేదని విమర్శించారు. ఎలివేటెడ్ కారిడార్ నిర్మా ణాలు ఎలా చేపట్టాలనే దానిపై కేసీఆర్ ప్రభుత్వంలో అనేక రాష్ట్రాలకు బృందాలను పంపించి అధ్యయం చేయించారని.. డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ నిర్మాణానికి ప్రణాళికలు కూడా రూపొందించారని తెలిపారు. కానీ రేవంత్ రెడ్డి నిన్న విడుదల చేసిన నమూనాలో కేవలం స్కైవే మాత్రమే ఉందని.. మెట్రో ఫెసిలిటీ ఎక్కడా కనిపించ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం మల్కాజ్‌గిరి పార్లమెంట్ నుంచి ఓట్లు పడాలనే ఉద్దేశంతోనే హుటాహుటిన.. కనీస అవగాహన లేకుండా ఎలివేటెడ్ కారిడార్ కోసం శంకుస్థాపన చేశారని విమర్శించారు.ఆ మీటింగ్‌కు రాకుండా ఎక్కడికి వెళ్లావ్‌రక్షణ శాఖ భూముల అప్పగించాలని గతంతో కేసీఆర్ ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు పంపిస్తే.. కేంద్ర రక్షణ శాఖ పుణె కంటోన్మెంట్ బోర్డుకు ఓ లేఖ పంపించిందని క్రిశాంక్ తెలిపారు. దానిపై స్పందించిన పుణె కంటోన్మెంట్ బోర్డు.. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డుకు కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతిపాదనలను పంపించి.. దానిపై తీర్మానం చేయాలని ప్రత్యేకంగా బోర్డు సమావేశం కూడా నిర్వహించదని అన్నారు. అయితే ఈ సమావేశానికి మల్కాజ్‌గిరి ఎంపీ హోదాలో ముఖ్య అతిథిగా రావాల్సిన రేవంత్ రెడ్డి హాజరు కాలేదని బయటపెట్టారు. ఆ సమావేశానికి సంబంధించి పుణె, సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు వెబ్‌సైట్‌లో మినట్స్ ఆఫ్ ది మీటింగ్స్ చూస్తే ఈ విషయం తెలుస్తుందని అన్నారు. కీలక సమావేశం జరిగినప్పుడు ఎందుకు హాజరు కాలేదని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. అప్పుడు మీటింగ్ రాని రేవంత్ రెడ్డి.. ఇప్పుడు క్రెడిట్ దొబ్బేయాలని ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. రక్షణ భూములను సాధించడంలో శ్రమ ఏమో కేటీఆర్‌ది.. ప్రచారం ఏమో రేవంత్ రెడ్డిది అని ఎద్దేవా చేశారు. పదే పదే ఢిల్లీ వెళ్లి రక్షణ శాఖ మంత్రులను ప్రత్యేకంగా కలిసి కేటీఆర్ సాధించిన దాన్ని రేవంత్ రెడ్డి ప్రచారం చేసుకుంటున్నారని క్రిశాంక్ విమర్శించారు.ఏదో ఒక్కటి డిసైడ్ అవ్వుకేసీఆర్ ప్రభుత్వానికి, బీజేపీ ప్రభుత్వానికి మధ్య ఘర్షణ కారణంగా రక్షణ శాఖ భూముల అప్పగింతలో జాప్యం జరిగిందని రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపైనా క్రిశాంక్ మండిపడ్డారు. బీజేపీకి బీఆర్ఎస్ బీటీమ్ అని రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ ప్రచారం చేసి.. అమాయకపు తెలంగాణ ప్రజలను మోసం చేసి.. అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లు దండుకున్నారని అన్నారు. ఇప్పుడు అధికా రంలోకి రాగానే.. కేసీఆర్‌కు బీజేపీతో ఘర్షణలు ఉన్నాయని.. అందుకే రాష్ట్రానికి ఏమీ రాలేదని అంటున్నారని విమర్శించారు. బీటీమ్ అని నువ్వే అంటావ్.. ఘర్షణలు ఉన్నాయని నువ్వే అం టావ్.. ఏదో ఒకటి డిసైడ్ అయ్యి చెప్పు రేవంత్ రెడ్డి అని వ్యాఖ్యా నించారు. వాస్తవానికి దీనిపై రేవంత్ రెడ్డికి అవగాహన లేదని పునరుద్ఘాటించారు. ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చినట్టుగా కేవలం ప్రచారం కోసమే హుటాహుటిన స్కైవేల నిర్మాణానికి శంకుస్థాపన చేశారని ఎద్దేవా చేశారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ ప్రజలను మోసం చేసేందుకు మాత్రమే ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారని విమర్శించారు. మీరు ఎన్ని అబద్ధపు ప్రచారాలు చేసినా.. హైదరాబాద్ నగరానికి, మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధిలో కేటీఆర్ పాత్రను చరిత్ర నుంచి తుడిచివేయలేరని స్పష్టం చేశారు.

# లేటు వయసులో ఘాటు ప్రేమ.. ఐదో పెళ్లికి సిద్ధమైన 93 ఏళ్ల బిలియనీర్

**హైదరాబాద్ :**ఆస్ట్రేలియన్-అమెరికన్ బిలియనీర్, మీడియా మెఘల్ పేరు తెచ్చుకున్న దిగ్గజ వ్యాపారవేత్త రూపర్ట్ మర్డోక్ మరో సారి వార్తల్లో నిలిచారు. 93 ఏళ్ల వయసులో మరో పెళ్లికి సిద్ధమయ్యారు. తన ప్రి యురాలు 67 ఏళ్ల ఎలీనా జుకోవా ఐదో పెళ్లి చేసుకోబోతున్నారు .కాగా, ఈ జంట ఇటీవలే ఎంగేజ్మెంట్ చేసుకున్నట్లు అమెరికా మీడియాలో వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా ఈ వృద్ధ జంట వివాహం చేసుకోబోతోందంటూ స్థానిక మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. ఈ ఏడాది జూన్‌లో కాలిఫోర్నియాలోని మార్డోక్ ఎస్టేట్‌లో వీరి వివాహం జరగనున్నట్లు సదరు కథనాలు పేర్కొంటున్నాయి. పెళ్లి పనులు కూడా మొదలు పెట్టారని, ఆహ్వానాలు కూడా పంపించారని తెలిసింది.ఎవరీ ఎలీనా జుకోవా..రష్యాకు చెందిన ఎలీనా జుకోవా అమెరికాకు వలస వచ్చారు. ఆమెకు ఇది రెండో వివాహం. గతంలో మాస్కో ఆయిల్ బిలియనీర్ అలెగ్జాండర్‌తో ఆమె కు వివాహమైంది. కొన్ని కారణాల రీత్యా వీరిద్దరూ విడిపోయారు. ఈ జంటకు ఓ కుమార్తె దాషా కూడా ఉంది. ఆమె రష్యన్ ఓలిగార్క్‌ను పెళ్లి చేసుకుని విడిపోయింది.కాగా, మర్డోక్ ఇప్పటికే నలు గురిని పెళ్లి చేసుకొని వారితో తెగదెంపులు చేసుకున్నారు. ఆ తర్వాత గతేడాది 65 ఏండ్ల యాన్ లెస్లీ స్మిత్ ఎంగేజ్మెంట్ చేసుకున్నారు. మార్చి 17న న్యూయార్క్‌లోని ఓ హోటల్‌లో వీరి ఎంగే జ్మెంట్ ఘనంగా జరిగింది. 'నాకు చాలా సంతోషంగా ఉంది.

నేను మళ్లీ ప్రేమలో పడ్డాను. ఇదే నా చివరి వివాహం అవుతుందని నాకు తెలుసు' అని నిశ్చితార్థం సమయంలో రూపర్ట్ మర్డోక్ వెల్లడించారు. నాలుగో భార్య అయిన జెర్రీ హాల్‌తో విడాకులు తీసుకుని ఏడు నెలలు కూడా పూర్తి కాకముందే ఆయన లెస్లీతో నిశ్చితార్థం చేసుకొని అప్పుడు అందరినీ ఆశ్చర్యానికి గురి చేశారు. అయితే నిశ్చితార్థం అయిన వారాల వ్యవధిలోనే వీరి బంధం తెగిపోయింది. లెస్లీ స్మిత్ అభిప్రా యాల విషయంలో మర్డోక్ అసౌకర్యానికి గురయ్యారని అందుకే లెస్లీతో వివాహాన్ని రద్దు చేసుకున్నట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి.మర్డోక్ మొదటిసారి ఆస్ట్రేలియాకు చెందిన ఫ్లైట్ అటెం డెంట్ పాట్రీషియా బుకర్ 1956లో వివాహం చేసుకున్నారు. వీరు 1967



వరకు కలిసే ఉన్నారు. అనం తరం విడిపోయారు. ఆ తర్వాత అన్నా మరియా మన్ వివాహం చేసుకుని.. 30 ఏళ్ల తర్వాత 1999లో ఆమెకు విడాకులు ఇచ్చారు. ఆ తర్వాత వెండీ డెంగ్ పెళ్లిచేసుకుని.. 2013 వరకూ కాపురం చేశారు. ఆమెకు విడాకులు ఇచ్చిన తర్వాత 2016లో జెర్రీ హాల్ (65)ను నాలుగో వివాహం చేసుకున్నారు. ఆమెను పెళ్లాడిన.. ఆరేళ్లకే విడాకులు తీసుకున్నారు.కాగా, రెండో భార్య అన్నా మరియా మన్ నుంచి విడిపోయిన సందర్భంలో మర్డోక్ చెల్లించిన భరణం అత్యంత ఖరీదైనవాటిల్లో ఒకటిగా నిలిచింది.

# భారత్ మార్కెట్లో షియోమీ ప్రీమియం ఫోన్ షియోమీ 14 ఆల్ట్రా ఆవిష్కరణ.. ధరెంతంటే..?!

**న్యూఢిల్లీ :**ప్రముఖ చైనా స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ షియోమీ తన ప్రీమియం ఫోన్ షియోమీ 14 ఆల్ట్రా భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. షియోమీ తన ఆల్ట్రా వేరియంట్ ఫోన్‌ను భారత్ మార్కెట్లో ఆవిష్కరించడం ఇదే తొలిసారి. గత నెలలో జరిగిన మొబైల్ వరల్డ్ కాంగ్రెస్ (ఎండబ్ల్యూసీ-2024) సందర్భంగా గ్లోబల్ మార్కెట్లలో షియోమీ 14 ఆల్ట్రా ఫోన్‌ను ఆవిష్కరించిన నెల లోపే భారత్ మార్కెట్లో ఆవిష్కరించడం గమనార్హం. క్వాల్‌కామ్ స్నాప్‌డ్రాగన్ 8 జెన్ 3 ఎస్వోసీ చిప్‌సెట్‌తో వస్తున్న షియోమీ 14 ఆల్ట్రాతోపాటు షియోమీ 14 ఫోన్ కూడా జత కలుస్తుంది.షియోమీ 14 ఆల్ట్రా ఫోన్ 16 జీబీ ర్యామ్ విత్ 512 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.99,999 పలుకుతుంది. ఈ ఫోన్ బ్లాక్, వైట్ కలర్ ఆప్షన్లలో లభిస్తుంది. ఈ ఫోన్ కొనుగోలుదారులకు షియోమీ మూడు నెలల యూ-ట్యూబ్ ప్రీమియం సబ్‌స్క్రిప్షన్ ఆఫర్ చేస్తున్నది. ఈ ఫోన్ రిజర్వ్ ఎడిషన్ కూడా షియోమీ ప్రకటించింది. రూ.9,999 చెల్లించి ప్రీ-రిజర్వ్ ఆర్డర్ బుక్ చేసుకున్న వారికి వచ్చేనెల ఎనిమిదో తేదీన ఫోన్ లభిస్తుంది. ఈ నెల 11 నుంచి ప్రీ-రిజర్వ్ ఆప్షన్ ప్రారంభం అవుతుంది. షియోమీ అఫిషియల్ వెబ్‌సైట్, షియోమీ హోం ఔట్‌లెట్ల వద్ద ఏప్రిల్ 12వ తేదీ మధ్యాహ్నం 12 గంటల నుంచి సేల్స్ ప్రారంభం అవుతాయి. ఐసీఐసీఐ బ్యాంక్ కార్డులపై కొనుగోలు చేసిన వారికి రూ.5,000 డిస్కౌంట్, సెలెక్ట్ డివైజ్‌లు కొనుగోలు చేస్తే అదనంగా రూ.5,000 ఎక్స్ఛేంజ్ బోనస్ లభిస్తుంది.షియోమీ 14 ఆల్ట్రా ఫోన్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు 3,200 1,440 పిక్సెల్స్ రిజొల్యూషన్‌తో 6.73 అంగుళాల ఎల్టీపీఓ అమోలెడ్ మైక్రో కర్వ్‌డ్ డిస్‌ప్లే, 3000 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్ కలిగి ఉంటుంది. ఓక్టాకోర్ స్నాప్‌డ్రాగన్ 8 జెన్ 3 ఎస్వోసీ చిప్‌సెట్‌తోపాటు 16 జీబీ ర్యామ్ విత్ ఒక టిగాబైట్ ఇన్‌బిల్ట్ స్టోరేజీ కెపాసిటీ కలిగి ఉంటది. ఈ ఫోన్ ఆండ్రాయిడ్ 14 బేస్డ్ హైపర్ ఓఎస్ వర్షన్‌పై పని చేస్తుంది.సర్క్యులర్ మాడ్యూల్‌లో క్వాడ్ రేర్ కెమెరా సెటప్‌తో వస్తుందీ షియోమీ 14 ఆల్ట్రా ఫోన్ . 50-మెగా పిక్సెల్ సోనీ ఎల్‌వైటీ 900 ప్రైమరీ కెమరా విత్ ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్ (ఓఐఎస్)తోపాటు రెండు 50-మెగా పిక్సెల్ సోనీ ఐఎంఎక్స్858 సెన్సర్




కెమెరాలు విత్ 3.2ఎక్స్ ఆప్టికల్ జూమ్ అండ్ 5ఎక్స్ ఆప్టికల్ జూమ్ కలిగి ఉంటాయి. నాలుగో కెమెరా 50-మెగా పిక్సెల్ అల్ట్రావైడ్ లెన్స్‌తో వస్తున్నది. సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 32-మెగా పిక్సెల్స్ సెన్సర్ కెమెరా కూడా ఉంటుంది.90వాట్ల వైర్డ్, 80వాట్ల వైర్‌లెస్, 10వాట్ల వైర్‌లెస్ చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ కలిగి ఉంటుందీ షియోమీ 14 ఆల్ట్రా .ఈ ఫోన్ 5జీ, వై-ఫై, బ్లూటూత్ 5.4, ఎన్ఎఫ్‌సీ, జీపీఎస్, గ్లోనాస్, నావ్ ఐసీ కనెక్టివిటీ కలిగి ఉంటుంది. చార్జింగ్ అండ్ డేటా ట్రాన్స్‌ఫర్ కోసం యూఎస్బీ టైప్-సీ పోర్ట్‌తో వస్తున్నది.

# రైల్వే ప్రొటెక్షన్ ఫోర్సులో 4,660 ఎస్సై, కానిస్టేబుల్ ఖాళీలు

**న్యూఢిల్లీ :** నిరుద్యోగులకు శుభవార్త. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రైల్వే రీజియన్లలో భారీగా కొలువుల భర్తీకి రైల్వేశాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. రైల్వే ప్రొటెక్షన్ ఫోర్సు రైల్వే ప్రొటెక్షన్ స్పెషల్ ఫోర్స్ మొత్తం 4,660 ఎస్సై, కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్ విడుదల చేసింది. దరఖాస్తు చేసుకునే అభ్య ర్థులు కానిస్టేబుల్ పోస్టులకు పదో తరగతి, ఎస్సై ఉద్యోగాలకు డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు నిర్దిష్ట శారీరక ప్రమాణాలు కలిగి ఉండాలి. దరఖాస్తు ప్రక్రియ ఏప్రిల్ 15వ తేదీ నుంచి ప్రారంభం కా నుండగా.. మే 14 వరకు అప్లయ్ చేసుకోవచ్చు. రాత పరీక్ష, ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్ట్ తదిత రాల ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుంది.మొత్తం పోస్టులు : 4,660పోస్టులు : ఎస్సై, కానిస్టే బుల్ఆర్ఆర్‌బీ రీజియన్లు : అహ్మదాబాద్, అజ్‌మేర్, బెంగళూరు, భోపాల్, కోల్‌కతా, మాల్దా, ముం బయి, ముజఫర్‌పూర్, భువనేశ్వర్, బిలాస్‌పూర్, చండీఘడ్, చెన్నై, గువాహటి, జమ్ము అండ్ శ్రీనగర్, పట్నా, ప్రయాగ్‌రాజ్, రాంచీ, సికింద్రాబాద్, సిలిగురి, తిరువనంతపురం, గోర ఖ్‌పూర్.అర్హతలు : దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు కానిస్టేబుల్ పోస్టులకు పదో తరగతి, ఎస్సై ఉద్యోగాలకు డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు నిర్దిష్ట శారీరక ప్రమాణాలు కలిగి ఉండాలి.ఎంపిక : రాత పరీక్ష, సీబీటీ, ఫిజికల్ ఎఫీషియెన్సీ టెస్ట్, ఫిజికల్ మెజర్‌మెంట్ టెస్ట్, మెడికల్ స్టాండర్డ్ టెస్ట్, సర్టిఫికేట్ వెరిఫికేషన్ తదితరాల ఆధారంగా ఎంపిక ఉంటుంది.జీతం : పోస్టులను



బట్టి రూ.21700 నుంచి రూ.35000 వరకు వయోపరిమితి: కానిస్టేబుల్ పోస్టులకు 18-28

# కపిలేశ్వరాలయంలో వైభవంగా మహాశివరాత్రి వేడుకలు

**తిరుపతి :** తిరుపతిలోని కపిలేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహాశివరాత్రి పర్వదినాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేకంగా క్యూలైన్లు, చలువపందిళ్లు, పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేశారు. ఆలయంలో ఉదయం 6 గంటలకు సర్వదర్శనం ప్రారంభం కాగా భక్తులు కపిలేశ్వరస్వామి, కామాక్షి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భోగితేరు ఊరేగింపు రథోత్సవాన్ని కోలాహలంగా నిర్వహించారు.రేపు శివపార్వతుల కల్యాణంకామాక్షి సమేత కపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహాశివరాత్రి మరుసటి రోజైన శనివారం శివపార్వతుల కల్యాణమహోత్సవానికి అధికారులు ఏర్పాట్లు చేశారు. సాయంత్రం 6 నుంచి రాత్రి 7 గంటల వరకు ఆర్జితసేవగా ఈ కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తామని వివరించారు.వైభవోపేతంగా చక్రధారుడి చక్రస్నానంతిరుపతి : శ్రీనివాస మంగాపురం కల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో చివరి రోజు శుక్రవారం చక్రస్నానం శాస్త్రోక్తంగా జరిగింది. అర్చకులు, అధికారులు, భక్తులు పెద్ద ఎత్తున స్నానాలు ఆచరించారు.అంతకుముందు ఉదయం 6 నుంచి 7 గంటల వరకు స్వామి, అమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించారు. పుష్కరిణి ఎదురుగా శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వస్వామివారికి, సుదర్శన చక్రత్తాళ్వార్లకు స్నపనతిరుమంజనం వైభవంగా నిర్వహించారు.



# ఇదో కొత్త బాధ్యతగా భావిస్తున్నా..

## రాజ్యసభకు నామినేట్ కావడంపట్ల సుధామూర్తి రియాక్షన్

**హైదరాబాద్ :** తనను రాజ్యసభ నామినేట్ చేయడం పట్ల ప్రముఖ విద్యావేత్త, ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి సతీమణి సుధామూర్తి సంతోషం వ్యక్తం చేశారు. ఈ మేరకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కృతజ్ఞతలు తెలిపారు. మహిళా దినోత్సవం రోజున ఈ అవకాశం కల్పించడం తనకు ఇచ్చిన పెద్ద బహుమతి అని.. దేశం కోసం పనిచేయడం కొత్త బాధ్యతగా భావిస్తున్నట్లు చెప్పారు.

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సుధామూర్తిని ఎగువ సభకు నామినేట్ చేసిన విషయం తెలిసిందే. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ మేరకు సుధామూర్తికి శుభాకాంక్షలు తెలుపుతూ ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. సుధామూర్తి రాజ్యసభకు నామినేట్ కావడం సంతోషకరమైన విషయమన్నారు. సామాజిక సేవలో సుధామూర్తిది స్ఫూర్తిదాయక ముద్ర అని కొనియాడారు. సామాజిక సేవ, దాతృత్వం, విద్య సహా విభిన్న రంగాలకు సుధా జీ చేసిన కృషి అపారమైనదని ప్రశంసించారు. సుధామూర్తి లాంటి వ్యక్తి రాజ్యసభలో ఉండటం నారీ శక్తికి ఒక శక్తివంతమైన నిదర్శనం అని కొనియాడారు. ఈ నేపథ్యలో ప్రధాని మోదీకి సుధామూర్తి కృతజ్ఞతలు తెలిపారు.



# వంట గ్యాస్ ధర తగ్గింపు రాజకీయ ఎత్తుగడ : మోదీ సర్కార్‌పై భగ్గుమన్న విపక్షం

**న్యూఢిల్లీ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎల్‌పీజీ సిలిండర్ల ధరను రూ. 100 తగ్గించినట్టు ప్రధాని నరేంద్ర మోదీ చేసిన ప్రకటనపై విపక్షాలు స్పందించాయి. మహిళా దినోత్సవం సందర్భంగా నారీ శక్తిని బలపరిచే క్రమంలో వంట గ్యాస్ ధరను సిలిండర్‌కు రూ. 100 చొప్పున తగ్గించాలని తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. అయితే కేంద్రం నిర్ణయంపై విపక్షాలు విమర్శలు గుప్పిస్తూ ఎన్నికలకు ముందు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం రాజకీయ ఎత్తుగడేనని,

ఇది మోదీ సర్కార్ మోసపూరిత చర్యని ఎన్సీపీ ఎంపీ సుప్రియా సూలే ఆక్షేపించారు.గత తొమ్మిదేండ్లుగా అధికారంలో ఉన్న కాషా య పాలకులకు గతంలో ఇలా ఎందుకు ఆలోచించలేదని ఆమె ప్రశ్నించారు. ఎన్నికలు ముం చుకొచ్చినప్పుడే వారికి గ్యాస్ ధరల భారం గుర్తుకువచ్చిందా అని నిలదీశారు. తమ ప్రభుత్వ హయాంలో గ్యాస్ సిలిండర్ కేవలం రూ. 430కే లభించేదని గుర్తుచేశారు. గత ఏడు నెలలుగా గ్యాస్ ధరలను ఎందుకు తగ్గించలేదని, ఎన్నికలకు ముందు ఇప్పుడే ఇలా ఎందుకు చేశారని తృణ మూల్ కాంగ్రెస్ ఎంపీ సాకేత్ గోఖలే కేంద్రాన్ని నిలదీశారు.బీజేపీ తెలివైన పార్టీ అని వారు రూ. 395 విలువైన సిలిండర్లను రూ. 1000కి విక్రయిస్తూ ఇప్పుడు ప్రధాని మోదీ దాన్ని రూ. 100 తగ్గించినట్టు ఆర్భాటంగా ప్రకటించారని కాంగ్రెస్ ప్రతినిధి సురేంద్ర రాజ్‌పుట్ వ్యాఖ్యానించారు. తృణమూల్ నేత సాఘరికా



ఘోష్ సైతం గ్యాస్ ధరల తగ్గింపు ప్రకటించిన సమయాన్ని తప్పుపట్టారు.

## బటర్ చికెన్ టేస్ట్ చేసిన కొద్దిసేపటికే ప్రాణాలు కోల్పోయాడు..అసలు ఏమైందంటే..!



**న్యూఢిల్లీ :** రెస్టారెంట్ నుంచి బటర్ చికెన్ కొనుగోలు చేసి తినిన వెంటనే ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయిన ఘటన బ్రిటన్‌లో వెలుగుచూసింది. చికెన్ కర్రీ లో ఉన్న నట్స్ అలర్జిక్ రియాక్షన్‌తో 27 ఏండ్ల వ్యక్తి మరణించారు. ఇంటికి వచ్చిన అనం తరం చికెన్ కర్రీ కొద్దిగా తీసుకోగానే కార్డి యాక్ అరెస్ట్‌తో కుప్పకూలాడు. ఇంగ్లండ్‌లోని గ్రేటర్ మాంచెస్టర్ పరిధిలో బురీ ప్రాంతానికి చెందిన జోసెఫ్ హిగ్గిన్సన్ అనఫిలాక్సిక్‌గా పిలిచే నట్స్, ఆల్మండ్స్ ఎలర్జీతో బాధపడుతుంటారు.ఇది ప్రాణాంతక అలర్జీ రియాక్షన్. జోసెఫ్ హిగ్గిన్సన్ తీసుకున్న బటర్ చికెన్ లేబుల్‌పై స్పష్టంగా ఇందులో ఆల్మండ్స్ ఉన్నాయని అలర్జీ సమాచారం పొందుపరిచారు. అయితే జోసెఫ్ గతంలో నట్‌లు ఉన్న డిష్‌లను తీసుకున్నా ఎలాంటి సమస్యలూ ఉత్పన్నం కాలేదని డిజిటల్ న్యూస్ పోర్టల్ మిర్రర్ పేర్కొంది. అయితే బాదం పప్పులతో కూడిన బటర్ చికెన్ కర్రీని కొద్దిగా తీసుకున్న వెంటనే హిగ్గిన్సన్ అలర్జీ రియాక్షన్‌తో ప్రాణాలు కోల్పోయారు.హిగ్గిన్సన్ అనఫిలాక్సిస్‌తో కన్నుమూశారని దర్యాప్తులో వెల్లడైంది. ఈ ఘటనలో టేక్ అవే తప్పిదమేమీ లేదని పోలీసులు నిగ్గుతేల్చారు. ఆయనకు తన అలర్జీల గురించి తెలుసని, ఏదైనా డిష్ తీసుకునే ముందు విధిగా అలర్జీలకు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకుంటాడని హిగ్గిన్సన్ కుటుంబసభ్యులు తెలిపారు.

## వ్యర్థాలను సముద్రంలోకి వదలవద్దని బోటును తగలబెట్టిన మత్స్యకారులు

**అమరావతి :** సముద్రంలోకి వ్యర్థాలకు విడుదల చేయవద్దని డిమాండ్ చేస్తూ కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి మండలం కోనపాపపేటలో వందలాది మత్స్యకారులు రోడ్డుపై బైఠా యించి నినాదాలు చేశారు. కాలుష్య పరిశ్ర మల నుంచి వ్యర్థాలను విడిచిపెట్టేందుకు సముద్రంలో వేసిన పైపులైన్లను తొలగించాలని రోడ్డుపై ఉన్న బోటును తగలబెట్టారు. ఆందోళనకారులు ఒంటిపై పెట్రోలు పోసుకుని ఆత్మహ త్య చేసుకుంటామని హెచ్చరించారు.పోలీసులు అక్కడికి వెళ్లి నిరసనకారులతో మాట్లాడి వారికి నచ్చచెప్పి పరిస్థితిని చక్కదిద్దారు. వ్యర్థాలు సముద్రంలోకి వదలడం వల్ల మత్స్య సంపద తగ్గిపోయే ప్రమాదం ఉందని, దీంతో తమకు జీవనోపాధిని కోల్పోయ్యే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. సముద్రంలోకి పైపులైన్ల ద్వారా వ్యర్థాలను వదలిపెట్టడాన్ని నిరసిస్తూ గత మూడు రోజులుగా మత్స్యకారులు ఆందోళన నిర్వహిస్తున్నారు. పైపులైన్లను వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు.



## వైభవంగా ప్రారంభమైన ఏడుపాయల జాతర



**మెదక్ :** మహా శివరాత్రి పురస్కరించుకొని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గ భవానీ అలయానికి భక్తులు పోటెత్తారు. ఏడుపాయల జాతర వైభవంగా ప్రారంభమైంది. శుక్రవారం ఏడుపాయల శ్రీ వనదుర్గ అమ్మవారికి ప్రభుత్వం తరపున కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులు, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు.వారికి వేద పండితులు, పాలకమండలి సభ్యులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్, ఎమ్మెల్యే దంపతులకు అర్చకులు వేదమంత్రాలతో పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. ఏడుపాయల జాతరకు ఆధ్యాత్మిక భావన ఉట్టిపడేలా ఏర్పాట్లు చేశామన్నారు. మూడు రోజులపాటు జరిగే ఈ జాతరలో అన్ని వసతులు కల్పించామన్నారు.

## బీసీ గురుకులాల సొసైటీ కార్యదర్శిగా బీ సైదులు


**హైదరాబాద్ :** తెలంగాణ బీసీ గురుకులాల సొసైటీ కార్యదర్శిగా ఐఎఫ్ఎస్ అధికారి బీ సైదులును ప్రభుత్వం నియమించింది. 2005 ఐఎఫ్ఎస్ బ్యాచ్‌కు చెందిన ఆయన ప్రస్తుతం చార్మినార్ సర్కిల్ సీసీఎఫ్‌గా పని చేస్తున్నారు. ఆయనను బీసీ గురుకులాల సొసైటీ కార్యదర్శిగా నియమిస్తూ సీఎస్ శాంతి కుమారి ఉత్త ర్వులు జారీ చేశారు. గురుకుల నియామక బోర్డులో సీనియర్ అధికారిగా ఆయనే ఉండ టంతో బోర్డు చైర్మన్‌గానూ వ్యవహరించే అవకాశాలు ఉన్నాయి. బీసీ గురుకులాల సొసైటీ కార్య దర్శిగా, గురుకుల నియామక బోర్డు చైర్మన్‌గా ఉన్న మల్లయ్య భట్టును ప్రభుత్వం బదిలీ చేసింది.

## విద్యార్థి దశలోనే సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి : టీటీడీ చైర్మన్



**తిరుపతి :** విద్యార్థి దశలో సమయాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుంటే జీవితకాలం సౌకర్యవంతంగా ఉండొచ్చని టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. తిరుపతి లోని పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో ఉన్న హరిణి హాస్టల్ బ్లాకులో అదనంగా నిర్మించిన భవనాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. , రోజువారి పుస్తకాలతో పాటు ఇతర పుస్తకాలను చదివితే జ్ఞానం పెరుగుతుందని తెలిపారు. రూ.14 కోట్లతో నాలుగు ఫ్లోర్లతో నూతన భవనం నిర్మించినట్టు, మొత్తం 112 గదుల్లో 672 మంది విద్యార్థినులకు అదనంగా బస కల్పించే వెసులుబాటు కలిగిందని చెప్పారు. ఇందులో 5 స్టడీ రూమ్‌లు, రిక్రియేషన్ హాలు, 105 స్నానపు గదులు, 105 మరుగుదొడ్లు ఉన్నాయన్నారు.కళాశాలలో మొత్తం 2,800 మంది విద్యార్థినులు చదువుకుంటున్నారని, నూతన భవనం నిర్మాణంతో మొత్తం 1850 మందికి హాస్టల్ వసతి సమకూరిందని చెప్పారు. టీటీడీ విద్యాసంస్థల్లో చదువుకునే విద్యార్థులందరికీ హాస్టల్ వసతి కల్పించేందుకు కృషి చేస్తామని వెల్లడించారు. ఒక మంచి పుస్తకం వంద మంది స్నేహితులతో సమానమని చెప్పారు.

## మెటా లేఆఫ్స్ : ఫేస్‌బుక్ మెసెంజర్‌లో 50 మంది ఉద్యోగులపై వేటు



**హైదరాబాద్ :**ఆర్థిక మందగమనం, వ్యయ నియంత్రణ చర్య లు, పునర్వ్యవస్థీకరణ, సామర్థ్యం ఇలా పేరే దైనా ఏదో ఓ సాకుతో టెక్ దిగ్గజాలు ఉద్యో గులను తొలగిస్తున్నాయి. మెటా సీఈవో మార్క్ జుకర్‌బర్గ్ గత ఏడాది సామర్థ్యంపై కంపెనీ దృష్టి సారిస్తుందని చేసిన ప్రకటన ప్రస్తుతం పలు మార్పులకు దారితీస్తోంది. మెటా సామ ర్థ్య సంవత్సరం కాస్తా ఉద్యోగులపై వేటుకు దారితీయడం టెకీల్లో గుబులు రేపుతోంది.ఫస్‌బుక్ మెసెంజర్ టీం 50 మంది ఉద్యోగులపై వేటు వేసింది.

ఫేస్‌బుక్ మెసెంజర్‌తో పాటు దాని కార్యకలాపాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా లేఆఫ్స్‌కు తెగబడినట్టు చెబుతున్నారు. లేఆఫ్స్‌పై వ్యాఖ్యానించేందుకు తిరస్కరించిన మెటా ప్రతినిధి కంపెనీ చేపట్టిన సామర్థ్య సమీక్ష కొనసాగుతోందని వెల్లడించారని బిజినెస్ ఇన్‌సైడర్ రిపోర్ట్ పేర్కొంది. జుకర్‌బర్గ్ ప్రకటించిన సామర్థ్య ఏడాది కాస్తా వేలాది కొలువుల కోతకు దారితీయడం కలకలం రేపుతోంది.ఏడాది పాటు ఈ ప్రక్రియను ప్రకటించినా దాన్ని నిరవధికంగా పొడిగించడంతో ఏ క్షణాన ఎవరి ఉద్యోగం ఊడుతుందోనని టెకీల్లో గుబులు రేగుతోంది. ఖర్చులకు కళ్లెం వేయడం, టీమ్‌లను ప్రక్షాళన చేసేందుకు మేనేజర్లు చొరవ చూపుతుండటం కూడా ఉద్యోగుల్లో ఆందోళన నెలకొంది.

## మొబైల్ ఎగుమతులు ఐదింతలు.. భవిష్యత్తులో 60 బిలియన్ డాలర్లకు : కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్



**న్యూఢిల్లీ :** పదేండ్ల క్రితం మొబైల్ దిగుమతి చేసుకునే స్థాయి నుంచి ఎగుమతి చేసుకునే స్థాయికి భారత్ ఎదిగింది. ఇదే క్రమంలో భవిష్యత్తులో భారత్ నుంచి 50-60 బిలియన్ డాలర్ల విలువైన మొబైల్ ఫోన్లు ఎగుమతి కాను న్నాయని కేంద్ర ఐటీ, కమ్యూనికేషన్స్ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. గడిచిన సంవత్సరంలో 11 బిలియన్ డాలర్ల విలువైన ఉత్పత్తులు ఎగుమతి అయ్యాయి. బుధవారం జరిగిన ఫిన్‌టెక్ సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..అలాగే ప్రస్తుతం ఎలక్ట్రానిక్స్ తయారీ రంగంలో 10 లక్షల మంది ఉపాధి పొందుతుండగా, భవిష్యత్తులో ఈ సంఖ్య 25 లక్షలకు చేరుకుంటుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. పదేండ్ల క్రితం 98 శాతం మొబైల్ ఫోన్లు దిగుమతి చేసుకుంటుండగా..ప్రస్తుతం 99 శాతం డివైజ్‌లు ఇక్కడే తయారవుతున్నాయన్నారు. గత పదేండ్లలో దేశవ్యాప్తంగా విమానాశ్రయాల సంఖ్య రెండింతలు పెంచినట్లు, అలాగే రైల్వే కిలోమీటర్లను కూడా భారీగా పెంచినట్లు మంత్రి చెప్పారు.20 లక్షల కోట్లకు మొబైల్ ఫోన్ల ఉత్పత్తిమొబైల్ ఇండస్ట్రీ రూ.19.45 లక్షల కోట్లకు చేరుకోనున్నదని ఇండస్ట్రీ బాడీ ఐసీఈఏ గురువారం వెల్లడించింది. పదేండ్లలో 20 లక్షల కోట్లకు చేరుకుంటున్నదని అంచనావేయగా..దీంట్లో రూ.19,45,100 కోట్లకు చేరుకున్నదని తెలిపింది. సంఖ్యపరంగా చూస్తే 245 కోట్ల యూనిట్ల మొబైళ్లు ఉత్పత్తి అయ్యాయి. 2014-15లో రూ.18, 900 కోట్లుగా ఉన్న మొబైల్ ఫోన్ల ఉత్పత్తి 2023-24 నాటికి 2 వేల శాతం పెరిగి రూ. 4,10,000 కోట్లకు చేరుకున్నదని పేర్కొంది.

## అంతర్జాతీయ మహిళాదినోత్సవం.. మహిళలకు బీవోబీ ప్రత్యేక ఆఫర్లు



**న్యూఢిల్లీ:** ప్రభుత్వరంగ సంస్థ బ్యాంక్ ఆఫ్ బరోడా(బీవోబీ)..అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఖాతాదా రులకు ప్రత్యేక ఆఫర్లు ప్రకటించింది. ఈ ఏడాది జూన్ 30లోగా బీవోబీ మహిళా శక్తి సేవింగ్స్ అకౌంట్ లేదా బీవోబీ వుమెన్ పవర్ కరెంట్ అకౌంట్ తీసుకున్నవారికి ఈ ఆఫర్లు వర్తించనున్నది.అలాగే డిసెంబర్ 31, 2024 వరకు రుణాలు తీసుకునేందుకు అవకాశం కల్పించింది. వీరు తీసుకునే రుణాలపై 25 బేసిస్ పాయింట్లు వడ్డీ రాయితీ కల్పిస్తున్నది బ్యాంక్. వీటిలో ద్విచక్ర వాహన రుణాలపై పావు శాతం, విద్యా రుణాలపై 0.15 శాతం, వాహన రుణాలపై 10 బేసిస్ పాయింట్లు, గృహ, మార్ట్‌గేజ్ రుణాలపై వడ్డీ రాయితీ ఇస్తున్నది. అలాగే రిటైల్ రుణాలపై ప్రాసెసింగ్ చార్జీలను బ్యాంక్ ఎత్తివేసింది. లాకర్ల చార్జీలపై 50 శాతం డిస్కౌంట్ ఇస్తున్నది.

## గొడ్డలితో నరికి చంపి మృతదేహాన్ని బావిలో పడేసి.. జగిత్యాలలో యువకుడి దారుణ హత్య



**హైదరాబాద్ :** జగిత్యాల జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. గొడ్డలితో నరికి ఓ యువ కుడిని హతమార్చారు. ఈ విషాదకర సం ఘటన రాయికల్ మండలం తాట్లవాయి గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. నాగెల్లి సురేష్24) అనే యువకుడిని గు ర్తు తెలియని దుండగులు గొడ్డలితో నరికి చంపారు.మృతదేహాన్ని వ్యవసాయ బావిలో పడేశారు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. పోస్ట్‌మార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. సురేష్ మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మహా శివరాత్రి.. పూజా మందిరంలో ధాన్యం చేసిన పిచ్చుక



**జగిత్యాల :** రాష్ట్ర వ్యాప్తంగా మహా శివరాత్రి వేడుకలు ఘనంగా కొనసాగుతున్నాయి. శివాలయాలన్నీ శివ నామస్మరణలతో మార్మో గిపోతున్నాయి. ఆలయాలకు వెళ్లలేని వారు ఇంట్లోనే తమ పూజా మందిరాల్లో ప్రత్యేక పూజలు చేసి, తమ భక్తిని చాటుకుంటున్నారు. జగిత్యాల జిల్లా ధర్మపురిలో మహా శివరాత్రి పర్వదినం రోజున ఓ ఇంట్లోకి పిచ్చుక ప్రవేశిం చింది. ఆ తర్వాత అది నేరుగా పూజా మందిరంలోకి వెళ్లింది. ఆ మందిరంలో పిచ్చుక చాలా సేపు కూర్చొని ధాన్యంలో నిమగ్నమైంది. దీంతో ఆ ఇంటి కుటుంబ సభ్యులు పరవ శించిపోయారు. శివరాత్రి రోజున పిచ్చుక అలా ధాన్యంలో కూర్చోవడం పేర్కొన్నారు.

# ఏఐతో మాస్ లేఆఫ్స్ : హెచ్‌సీఎల్ మాజీ సీఈవో వినీత్ నాయర్ వార్నింగ్

**హైదరాబాద్ :**ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రాకతో ముఖ్యంగా ఐటీ పరిశ్రమలో కొలువుల కోతపై ఆందోళన నెలకొంది. మనుషులు చేసే ఉద్యోగాలను ఏఐ రీప్లేస్ చేస్తుందనే భయాలు టెకీల్లో గుబులు రేపుతున్నాయి. ఏఐ టూల్స్‌తో ఐటీ పరిశ్రమలో సిబ్బంది అవసరాలను 70 శాతం తగ్గిం చవచ్చని హెచ్‌సీఎల్ మాజీ సీఈవో బాంబు పేల్చారు. ఆటోమేషన్‌తో మాస్ లేఆఫ్స్ తప్పదని ఆయన హెచ్చరించారు. ఫ్రెష్ గ్రాడ్యుయేట్స్‌ను నియమించుకునే బదులు ప్రస్తుత ఉద్యోగుల నైపు ణ్యాలను మెరుగుపరచాలని సూచించారు.చాట్‌జీపీటీ, జెమిని, కోపైలట్ వంటి ఏఐ టూల్స్ రాకతో లేటెస్ట్ టెక్నాలజీ టూల్స్‌తో సంప్రదాయ ఉద్యోగాలు కనుమరుగవుతాయనే ఆందోళనల మధ్య నాయర్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరిచుకున్నాయి. ఏఐ టూల్స్ కారణంగా కంపెనీల హైరి ంగ్ అవసరాలు 70 శాతం తగ్గుతాయని నాయర్ స్పష్టం చేశారు.

భవిష్యత్‌లో కోడర్స్‌ను ఏఐ రీప్లేస్ చేస్తుందని ఎన్‌విదియా సీఈవో జెన్సెన్ హువాంగ్ వెల్లడించారు.ఉద్యోగులు చేపట్టే కోడి ంగ్, టెస్టింగ్, మెయింటెనెన్స్, ట్రబుల్ టికెట్స్ రెస్పాండింగ్ స్కిల్స్‌ను ఏఐ చేపడుతుందని ఆపై ఈ నైపుణ్యాలన్నీ వాడుకలో లేనివిగా మారతాయని, ఫలితంగా పెద్దసంఖ్యలో లేఆఫ్స్ చూస్తామని నా యర్ హెచ్చరించారు. అయితే ఏఐతో లాభదాయత సహా అన్ని విభాగాల్లో మెరుగైన ఫలితాలు ఉండటంతో కంపెనీలు ఉద్యోగులను తొలగించకుండా తమతో కొనసాగించడం మేలు చేస్తుందని నాయర్ పేర్కొన్నారు. భారత ఐటీ కంపెనీలకు ఏఐ




అపార అవకాశాలు కల్పిస్తుందని స్పష్టం చేశారు.

# తులం 72,000.. ఈ ఏడాది సరికొత్త శిఖరాలకు పసిడి ధరలు!

**న్యూఢిల్లీ :** బంగారం ధరలు మున్ముందు మరింతగా పెరిగే అవకాశాలే కనిపిస్తున్నాయి. ఇప్పటికే రికార్డు స్థాయిల్లో కదలా డుతున్న పుత్తడి విలువ.. ఈ ఏడాది సరికొత్త శిఖరాలనే అధిరో హిస్తుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలోనే ఈ సంవత్సరం 10 గ్రాములు రూ.72,000 పలుకుతుందన్న అంచనా ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. దేశ, విదేశీ స్టాక్ మార్కెట్ల తీరుతెన్నులు, భౌగోళిక రాజకీయ పరిస్థితులు, ఆయా దేశాల సెంట్రల్ బ్యాంకుల విధానాలు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వృద్ధిరేటు, డాలర్ ఇండెక్స్, భారత్‌సహా పలు ప్రధాన దేశాల్లో ఎన్నికలు.. కలిసి పసిడి ధరల్ని ఎగదో యవచ్చన్న విశ్లేషణలు ఇప్పుడు వస్తున్నాయి. ఆకర్షణీ యంగా..బంగారం అంటే ఇప్పుడు ఓ పెట్టుబడి. ఒకప్పుడు కేవలం అలంకరణలో భాగంగానే ఉన్న పుత్తడి.. నేడు అంతకు మించేనని చెప్పకతప్పదు. అందుకే భౌతిక రూపం నుంచి పత్రా లు, డిజిటల్‌గానూ గోల్డ్ మారిపోయింది. మదుపరులకు బం గారం ఓ సురక్షిత పెట్టుబడి సాధనంగా తయారైందంటే విష యాన్ని అవగతం చేసుకోవచ్చు. ఇందుకు తగ్గట్టే గత ఏడాది మదుపరులకు బంగారంపై పెట్టుబడులు దాదాపు 15 శాతం రాబడుల్ని అందించాయి.దీంతో ఈ ఏడాది కూడా ఇన్వెస్టర్లకు గోల్డ్ అత్యంత ఆకర్షణీయమనే చెప్పుకోవచ్చని మెజారిటీ ట్రేడర్లు అంటున్నారు. ముఖ్యంగా ఈ ఏడాది అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్.. తమ వడ్డీరేట్లను కనీసం మూడుసాట్లరైనా తగ్గించనుందన్న అంచనాలున్నాయి. ఇదే జరిగితే అమెరికా బాండ్ ఈల్డ్స్ మరింత పడిపోవడం ఖాయం. ఈ పరిణామం



చివరాఖరికి పుత్తడి ధరలు పెరిగేందుకే దారితీస్తుందని చెప్తున్నారు.సెంట్రల్ బ్యాంకులతో..పసిడి విషయంలో ఆయా దేశాల సెంట్రల్ బ్యాంకులు వ్యవహరిస్తున్న తీరు కూడా మార్కెట్‌లో ధరల్ని పెంచేస్తున్నది. అంతర్జాతీయ పరిణామాలతో దేశ ఆర్థిక వ్యవస్థకు ముప్పు వాటిల్లకుండా రిజర్వ్ బ్యాంకులు బంగారాన్నే రక్షణ కవచంగా ఎంచుకున్నాయి. గత 13 ఏండ్లుగా రిజర్వ్ బ్యాంకుల వద్ద స్థిరంగా పెరుగుతున్న పసిడి నిల్వలే ఇందుకు నిదర్శనం. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) వద్ద కూడా పెద్ద ఎత్తునే గోల్డ్ రిజర్వులున్నాయి. నిరుడు సెప్టెంబర్ ఆఖరు నాటికి 807 టన్నుల బంగారం ఉన్నట్టు అంచనా.అమెరికా, చైనా, జపాన్‌తోపాటు ఆయా యూరో దేశాలూ భారత్ కంటే ఎక్కువే బంగారం నిల్వల్ని పోగే శాయి. ఇక సెంట్రల్ బ్యాంకుల వడ్డీరేట్ల పెంపుతో ప్రపంచ ఆర్థిక వృద్ధిరేటు మందగిస్తున్నదని అంతర్జాతీయ ద్రవ్యనిధి చెప్తు న్నది. దీంతో మదుపరులు తమ పెట్టుబడులను ఇంకాస్త పసిడి వైపు మళ్లిస్తున్నారని, ఫలితంగా డిమాండ్ పెరిగి రేట్లు రికార్డుల్ని సృష్టిస్తున్నాయన్న వాదనలూ ఉన్నాయి. మిడిల్‌ఈస్ట్, రష్యా-ఉక్రెయిన్ ఆందోళనలూ బంగారం రేట్లకు రెక్కల్ని తొడు గుతు న్నాయని ఇంకొందరి అభిప్రాయం.ఆగని రికార్డు పరు గులు బంగారం ధరలు వరుస రికార్డుల్ని నెలకొల్పుతున్నాయి. గురు వారం ఢిల్లీలో 24 క్యారెట్ 10 గ్రాములు మరో రూ.500 పుం జుకొని రూ.65,650 వద్దకు చేరింది. దీంతో నూతన ఆల్‌టైమ్ హై రికార్డు ఏర్పడింది. హైదరాబాద్‌లోనూ 24 క్యారెట్ పసిడి తులం రూ.430 ఎగిసి రూ.65,560గా ఉన్నది. 22 క్యారెట్ రూ.400 ఎగబాకి రూ.60,100 పలికింది. ఇక కమోడిటీస్ మార్కెట్‌లో కోమెక్స్ స్పాట్ గోల్డ్ ఔన్సు విలువ ఏకం గా 2,161.50 డాలర్లకు చేరింది.ఈ క్రమంలోనే ఒకానొక దశలో తులం రూ.67వేలదాకా పలికింది. వెండి 24.10 డాలర్లుగా ఉన్నది. ఫెడ్ రిజర్వ్ చీఫ్ జెరోమ్ పావెల్.. ఈ ఏడాది వడ్డీరేట్లు తగ్గుతాయని పునరుద్ఘాటించడమే ఇందుకు కారణమని ట్రేడర్లు విశ్లేషిస్తున్నారు. అలాగే వెండి కిలో ఢిల్లీలో రూ.400 పెరిగి రూ.74,900గా ఉన్నది. హైదరాబాద్‌లో రూ.500 అందుకుని రూ.78,500 పలికింది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది చివరికల్లా కిలో రూ.90,000 దరిదాపుల్లోకి వెళ్లవచ్చన్న అంచనాలు వ్యక్తమవుతున్నాయి. పరిశ్రమల నుంచి డిమాండ్ పెరుగుతు ండటమే ప్రధాన కారణమని చెప్తున్నారు.

# సింగరేణికి తాడిచర్ల కోల్ బ్లాక్-2..

## కేంద్రం సానుకూలత: డిప్యూటి సీఎం భట్టి

**హైదరాబాద్:** తాడిచర్ల కోల్ బ్లాక్-2లో సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తి చేయడానికి కేంద్రం సానుకూలత వ్యక్తం చేసిందని, త్వరలోనే అప్రూవల్ వస్తుందన్న ఆశాభావాన్ని రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వ్యక్తం చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన.. సింగరేణికి కావాల్సిన గనులు, ఇతరత్రా సమస్యల పరిష్కారం కోసం గురువారం కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని, వర్చువల్ మీటరింగ్ విధానంతో పేదల ఇండ్లకు సౌర విద్యుత్తును అందించే విషయమై కేంద్ర విద్యుత్తు శాఖ మంత్రి ఆర్‌కే సింగ్‌ను కలిశారు.వారికి వినతి పత్రాలు అందజేశారు. అనంతరం అక్కడ మీడియాతో మాట్లాడుతూ..

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని తాడిచర్ల కోల్ బ్లాక్-2ను 2013లోనే సింగరేణికి కేటాయించారని గుర్తుచేశారు. 30 ఏండ్లపాటు 182 మిలియన్ టన్నుల బొగ్గు నిక్షేపాలను ఇక్కడ వెలికితీసే అవకాశముందని తెలిపారు. అలాగే జైపూర్ పవర్ ప్లాంట్‌లో థర్మల్ విద్యుదుత్పత్తి కోసం సింగరేణికి ఒడిశాలో కేటాయించిన నైని బొగ్గు గనుల్లో తవ్వకాలకున్న అడ్డంకులను తొలగించాలని కూడా జోషికి విన్నవించినట్టు భట్టి తెలియజేశారు.దీంతో ఆ రాష్ట్ర ముఖ్య మంత్రితో మాట్లాడి అన్ని అనుమతులు వచ్చేలా ప్రయత్నిస్తానని కేంద్ర మంత్రి హామీ ఇచ్చా రన్నారు. ఇక కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకుంటామన్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనలపై కేంద్ర మంత్రి సింగ్ సానుకూలంగా స్పందించారని భట్టి తెలియజేశారు. త్వరలోనే ఓ నిర్ణయం



తీసుకుంటామని చెప్పారన్నారు. ఈ పర్యటనలో భట్టి వెంట ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సయ్యద్ అలీ ముర్తుజా రిజ్వీ, సింగరేణి సీఎండీ ఎన్ బలరాం తదితరులున్నారు.

# బిల్డాక్స్‌తో తస్మాత్ జాగ్రత్త.. ఆ ప్రాజెక్టులకు అనుమతులు లేవన్న రెరా

**హైదరాబాద్:** ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ బిల్డాక్స్‌తో తస్మాత్ జాగ్రత్త అని రెరా హెచ్చరించింది. హైదరాబాద్‌లోని గుం డ్లపోచంపల్లి వద్ద నిర్మిస్తున్న ప్రాజెక్టుకు మాత్రమే అనుమతులు ఉన్నాయని, మిగిలిన ప్రాంతాల్లో నిర్మిస్తున్న ప్రాజెక్టులకు ఎలా ంటి అనుమతులు లేవని రెరా ఒక ప్రకటనలో హెచ్చ రించి ంది.ఇలాంటి ప్రాజెక్టులలో కొనుగోళ్లు జరపకూడదని హెచ్చరించింది. ఒక్క ప్రాజెక్టుతోపాటు ఇతర ప్రాంతాల్లో కూడా విక్రయాలు చేస్తున్నట్లుగా తమ దృష్టికి వచ్చిందని వివరించింది.




బిల్డాక్స్ సంస్థ హఫీజ్‌పేటలోని సర్వే నంబర్ 80లో గల స్థలంలో ప్లాట్లలో అమ్మకాలు నిర్వహిస్తున్నట్లు దరఖాస్తుదారు ఫిర్యాదు మేరకు ఈ నెల 6,7 తేదిల్లో బిల్డాక్స్ ప్రతినిధులు, ఫిర్యాదుదారులను రెరా అధికారులు విచారించారు.ఈ ఆరో పణలు నిరాధారమైనవని కంపెనీ ప్రతినిధులు వెల్లడి ంచ గా..ఫిర్యాదుదారుడు మాత్రం కొండాపూర్‌లోని హఫీజ్‌పేటలో గల బిల్డాక్స్ కంపెనీలో తాను కొనుగోలు చేసిన రశీదును సమర్పించినట్లు రెరా ఒక ప్రకటనలో వెల్లడించింది.

# తానూర్ లోని రాజేశ్వరాలయంలో మహాశివరాత్రి వేడుకలు



**మార్చ్ 08 తానూర్** మండల కేంద్రంలోని శ్రీ రాజేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినం పురస్కరి ంచుకొని భక్తులు,ప్రత్యేక పూజలు చేశారు.భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షలు,జాగరణలతో వేడుకగా జరుపుకున్నారు.ఆలయ పూజారి సచిన్ పాఠక్ రుద్రాభిషేకము ,బిల్వార్చన, పాలాభిషేకం, కార్య క్రమాలు నిర్వహించారు .మండలంలోని ఆయా శివాలయాల్లో పూజలు,అర్చనలు, శివపార్వతుల కళ్యాణోత్సవాలను, శివనామస్మరణతో ఆలయాలు మారుమ్రోగాయి.అనంతరం అన్న పూజ, అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.


# వరంగల్ పార్లమెంట్ సీటు మహిళలకు కేటాయించాలి



**స్టేషన్ఘన్పూర్ మార్చి 8 :** స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గం నుండి సిరిపురం ఇందిర గారు రెండుసార్లు కొద్ది మెజార్టీతో ఓడిపోవడం జరిగింది కావున వరంగల్ పార్లమెంట్ సీటు సిరిపురం ఇంద్ర గారికి కేటాయించాలని నస్కల్ గ్రామానికి చెందిన యూత్ అధ్యక్షుడు చాగంటి మణి మాదిగ డిమాండ్ చేశారు బిజెపి నాయకులు మహిళలకు ఉన్నతమైన పదవులు ఇవ్వడం జరుగుతుంది రాష్ట్రపతిగా గిరిజన మహిళను ఎన్నుకోవడం జరిగింది అలాగే మన కాంగ్రెస్ పార్టీలో కూడా మహిళలకు ఉన్నతమైన పదవులు ఇవ్వాలని వరంగల్ పార్లమెంట్ స్థానాన్ని మహిళలకు కేటాయించాలని మా యొక్క అభిప్రాయం ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు మనీ మాదిగ మరియు ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# జమాయిల్ పుల్ల ట్రాక్టర్ల పై చర్యలు శూన్యం...?

**గత అధికారి ట్రాన్స్ఫర్ కావడంతో రెచ్చిపోతున్న పుల్ల కాంట్రాక్టర్లు...?**
**ప్రస్తుత అధికారి అధిక లోడ్ పుల్ల ట్రాక్టర్ల పై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు...?**
**ప్రధాన రహదారి గుండా పుల్ల ట్రాక్టర్ వెళ్తుంటే బెంబేలెత్తుతున్న పాదచారులు,చిరు వ్యాపారులు**
**జామాయిల్ సువాబులు అధిక లోడు ట్రాక్టర్లు కాంట్రాక్టర్స్ పై ఇంతవరకు కఠినమైన చర్యలు తీసుకోకపోవటానికి కారణం ఏమిటి...?**
**కొందరు పుల్ల ట్రాక్టర్స్ ఓనర్స్, కాంట్రాక్టర్స్ అంతా మా కనసన్నలోనే సాగుద్ది అంటున్న వైనం...?**



**బూర్గంపహాడ్: మార్చి, 08** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గం పహాడ్ మండలం సారపాక అనునిత్యం వందలాది జామాయిల్ సుబాబులు ట్రాక్టర్లు ఐటిసి కి పుల్ల కాంట్రాక్టర్స్ సప్లై చేస్తూ ఉంటారు ట్రాక్టర్ ఓనర్స్ పుల్ల కాంట్రాక్టర్లు ధనాపేక్ష ధ్యేయంగా ఎవరే ఏమైపోతే మాకేంటి అన్నట్లు అధిక లోడులతో సారపాక ఐటిసి కి సప్లై చేస్తూ ఉంటారు.
ఈ క్రమంలో అధిక లోడుతో వస్తున్న ట్రాక్టర్లు పల్టీలు కొట్టడం యాక్సిడెంట్లు జరగటం వలన డ్రైవర్లు చనిపోవడం అటుపక్క వాహనదారులు కూడా కాళ్లు చేతులు విరిగి కుటుంబాలు రోడ్డున పడ్డ దాఖలాలు ఎన్నో ఉన్నాయి.అయినా సరే పుల్ల కాంట్రాక్టర్ ట్రాక్టర్ ఓనర్స్ వారికి ఏమీ పట్టనట్లు వారు పోతే వీరు? వీరు పోతే ఇంకొకరు అన్న తీరుగా వేరే కొత్త డ్రైవర్స్ ను పురమాయించుకుంటూ వారి సంపాదనే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నారు.ఇంత జరుగుతున్నా కానీ అటువైపు కన్నెత్తి చూడని అధికారులు? గతంలో ఉన్న అధికారి అరకు కొరకు చర్యలు తీసుకునేవారు? ఇప్పుడు వచ్చిన అధికారి అధిక లోడు పుల్ల ట్రాక్టర్ల పై ఓనర్స్ పై కాంట్రాక్టర్లపై ఎటువంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని కొందరు ప్రజలు ఆరోపిస్తున్నారు.ఏది ఏమైనప్పటికీ పై స్థాయి అధికారులైన అధిక లోడు తో వస్తున్న జామాయిల్ సుబాబుల్ ట్రాక్టర్ల పై చర్యలు తీసుకోవాలని మరికొన్ని కుటుంబాలు రోడ్డున పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరుకుంటున్న స్థానిక ప్రజలు బాధిత కుటుంబాలు సామాజిక కార్యకర్తలు...

# ప్రజాపాలన లో మహిళా ప్రాతినిధ్యం భాగస్వామ్యం గణనీయం

### మహిళా దినోత్సవ వేడుకలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు సురభి రాజేష్



**ములకలపల్లి మార్చి 8 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం లో మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకుడు సురభి రాజేష్ జగన్నాధపురం పల్లెదావఖాన లో మహిళా వైద్యాదికారిని శాలువాతో సన్మానించారు అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళా సాదికారత కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యపడుతుందని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలు మహిళ లే ప్రామాణికంగా అమలు చేస్తున్నారాని మహిళలకు ఉచిత బస్సు 500 లకే గ్యాస్ సిలిండర్ ఇతర పథకాలు మహిళల కోసమని త్వరలోనే సున్నా వడ్డీ తో మహిళా స్వయం సహాయక సంఘాలకు రుణాల కై ప్రభుత్వం కసరత్తు చేస్తుందని అన్నారు. కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# 11న జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన ఖరారు



**జూలూరుపాడు, కొత్తగూడెం, మార్చి.08:** ఈ నెల 11న జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన మరియు ఇందిరమ్మ ఇళ్ల పథక ప్రారంభం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల, ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్, ఎస్పీ రోహిత్ మరియు జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సోమవారం ఉదయం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
ఇతర క్యాబినెట్ మంత్రులతో కలిసి భద్రాచలం పర్యటించనున్నారని తెలిపారు. ఉదయం ముందుగా సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకుని, మిథిలా స్టేడియంలో ఏర్పాటుచేసిన జిల్లా అధికారుల సమీక్షా సమావేశంలో పాల్గొంటారని, తదుపరి, అక్కడే ఏర్పాటు చేసిన సభలో మూడు వేలమంది ప్రజల సమక్షంలో ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని ప్రారంభిస్తారని, తదుపరి భోజన అనంతరం, మణుగూరులో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో పాల్గొంటారనితెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీతో మాట్లాడుతూ హెలిపాడ్ ఏర్పాట్లు, భద్రత ఏర్పాట్లు, క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. హెలిపాడ్ వద్ద అంబులెన్స్, డాక్టర్లు, ఫైర్ ఇంజన్, మొదలగు అత్యవసర ఏర్పాట్లుచేయాలన్నారు. ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ తో మాట్లాడుతూ కళ్యాణ మండపం వద్ద ఎలక్ట్రికల్,జనరేటర్, ఏసీల ఏర్పాటు వాహనాల పార్కింగ్ కొరకు వసతి ఏర్పాట్లు పర్యవేక్షించలన్నారు.
ముఖ్యమంత్రి దైవదర్శనం, సమీక్షా సమావేశం, ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభోత్సవానికి వచ్చే ప్రజలకు సిట్టింగ్ అరేంజ్మెంట్, మంచి నీటి వసతి, పరిశుద్ధ శాఖాహార భోజన ఏర్పాట్లు చేయవలసిందిగా ఆర్డీవో భద్రాచలం ను ఆదేశించినైనది. సీతమ్మ సాగర్ ప్రాజెక్టుపై జరిగిన, జరగవలసిన పనులు పూర్తి నివేదిక సిద్ధం చేసుకోవాలని ఇరిగేషన్ ఈ ఈ శ్రీనివాస్ రెడ్డిని ఆదేశించారు.
బార్కేడింగ్ ఏర్పాట్లు, హెలిపాడ్ ఏర్పాట్లు, కుర్చీలు ఏర్పాట్లు, మణుగూరులో జరిగే బహిరంగ సభ, ఏర్పాట్లన్నీ క్షుణ్ణంగా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వర్లు ను ఆదేశించారు. భద్రాచలం దేవస్థానం అభివృద్ధి పనులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సిద్ధం చేసుకోవాలని దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రమాదేవిని ఆదేశించారు. భద్రాద్రి కొత్తగూడెం డిఆర్ఓ రవీంద్రనాథ్ ను అన్ని ఏర్పాట్లపై పర్యవేక్షించవలసిందిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ఆదేశించారు.
ఈ టెలి కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ రవీంద్రనాథ్, డి ఆర్ డి ఓ విద్యాచందన, జిల్లా పరిపాలన అధికారి గన్య, డి ఎం హెచ్ ఓ శిరీష, డీఎస్ఓ రుక్మిణి, భద్రాచలం ఆర్డీవో కే దామోదర్ రావు, కొత్తగూడెం ఆర్డీవో మధు, ఆర్ అండ్ బి ఈఈ వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాసరావు , ఎక్సైజ్ సూపరింటెంట్ జానయ్య, ఇరిగేషన్ ఈఈ అర్జున్ , మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎం జి ఎం లో ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు

**గత ప్రభుత్వ తొత్తులుగా ఉన్న సంఘ నాయకుల్లారా ఐ.యన్.టీ యూ.సి ఉద్యోగుల జోలికి వస్తే ఖబర్ధార్ మంత్రి కొండా సురేఖ హెచ్చరిక.**
**యం జి యం లో ఉన్న ప్రధాన సమస్యలపై మూడు రోజుల్లో ముఖ్యమంత్రి గారితో సమీక్షా సమావేశం ఏర్పాటు చేస్తాం ..**




**వరంగల్ న్యూస్:8.** ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు యం జి యం అకడమిక్ హాల్ లో ఐ యన్ టీ యూ సి యం. జి.యం బ్రాంచ్ కమిటీ జనరల్ సెక్రటరీ శ్రీమతి ప్రీతి సజినీ అధ్యక్షతన ఘనంగా జరిగినవి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు కొండా సురేఖ అటవీ, పర్యావరణ,దేవదాయ శాఖ మంత్రి వర్యులు మరియు నాయిని రాజేందర్ రెడ్డి, యం ఎల్ ఏ, హన్మకొండ, హాజరై నారు.
ఈ సమావేశాన్ని ఉద్దేశించి పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మాట్లాడుచూ రేవంత్ రెడ్డి నాయకత్వం లో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం, ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం అని మేని ఫెస్టో లో పెట్టిన ఆరు గ్యారెంటీ లలో ఒక్కొక్కటి అమలు చేస్తున్నా మని, ఉద్యోగుల ఖాళీలు అన్ని భర్తీ చేస్తున్నా మని, ఉద్యోగుల సమస్య లు అన్నీ కూడ త్వరలోనే పరిష్కారం చేస్తా రని, ఉద్యోగుల కు శాపం గా మారిన , సి పి యస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని, పెండింగ్ లో ఉన్న డీ ఏ లు అన్నింటిని త్వరలోనే చెల్లిస్తామని, కాంట్రాక్టు ఉద్యోగులందరిని రెగ్యులర్ చేస్తా మని, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల కు సమాన పనికి సమాన వేతనాలు వచ్చేలా చర్యలు తీసుకుంటా మని, ఈ కుబేర్ వల్ల బిల్లులు అన్ని పెండింగ్ లో ఉంటున్నాయని, త్వరలో నే ఈ కుబేర్ ను రద్దు చేసి ట్రెజరీ ద్వారా నే జీత బత్యాలు వచ్చేలా కృషి చెస్తా మని తెలిపారు. ఈ సందర్భంగా కొండ సురేఖ అటవీ,పర్యావరణ,దేవదాయ శాఖ మంత్రివర్యులు మాట్లాడుతూ,గత ప్రభుత్వం తీసుకొచ్చిన 317 జీ.వో వల్ల ఉద్యోగులకు తీవ్రంగా నష్టం జరిగింది. కాబట్టి ఇట్టి జి ఓ ను రద్దు చేసి నష్ట పోయిన ఉద్యోగుల కు న్యాయం చేస్తా మని,జి ఓ 142ని కూడ రద్దు లేదా సంవరించుటకు కృషి చేస్తామని గత ప్రభుత్వం ఉద్యోగులకు సరైన టైమ్ కు జీతాలు ఇవ్వకపోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొన్నారని,మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి తేదీన జీతాలు చెల్లించడం వల్ల ఉద్యోగులు హర్షం వెలి బుచ్చు తున్నారని, ప్రజా ప్రభుత్వం లో ఉద్యోగులు చాలా ఆనందం గా ఉన్నారని తెలిపారు.ఉద్యోగుల సమస్య లు అన్నీ కూడ త్వరలో నే మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిష్కారం చేస్తారని, రాబోవు రోజుల్లో ఉద్యోగుల పెండింగ్ సమస్యలన్నింటినీ ముఖ్యమంత్రి తో మాట్లాడి పరిష్కారం చేస్తా మని, ఉద్యోగులకు ఏ ఒక్క ఆపద వచ్చినా కంటికి రెప్పలా కాపాడుకుంటామని తెలిపారు.నేషనల్ హెల్త్ మిషన్ (యన్ హెచ్ యం) లో పని చేస్తున్న ఉద్యోగుల పెండింగ్ వేతనాలు త్వరలో నే చెల్లిస్తా మని తెలిపారు. గత 10 సంవత్సరాల లో గత ప్రభుత్వ తొత్తులుగా ఉండి భజన చేసిన సంఘాల నాయకులను దగ్గరికి రానియమని, ఐ యన్ టీ యూ సి నాయకుల జోలికి వస్తే ఖభర్ధార్ అని హెచ్చరించారు.యం జి యం ఆసుపత్రి లో జరుగుచున్న కార్యక్రమములన్నింటి మీద మూడు రోజుల్లో ముఖ్యమంత్రి తో సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి అన్ని సమస్య లు పరిష్కారం చేస్తా మని తెలిపారు. ఇట్టి సమావేశంలో మంత్రి ని, యం ఎల్ ఏ, మరియు యం జి యం అధికారులను, ముఖ్య అతిథులను ఘనంగా సన్మానం చేసినారు.ఈ సమావేశంలో లో యం జి యం సూపరింటెండెంట్ డా. వి. చంద్రశేఖర్, తెలంగాణ ఉద్యోగుల జే ఏ సి గౌరవ అధ్యక్షులు డా పిల్లి సాంబ శివ రావు, ఆర్ యం ఓ లు డా. మురళి, డా. అంబి శ్రీనివాస్,డా. అనితా రెడ్డి, డా. హిమాన్షు, డా. మానస, అనురాధ, ఐ యన్ టీ యూ సి స్టేట్ వైస్ ప్రెసిడెంట్స్ బత్తిని సుదర్శన్ గౌడ్, కొప్పు ప్రసాద్, వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షులు ఫయాజ్, వరంగల్ జిల్లా నాయకులు యన్ సోమేశ్వర్, గుగులోత్ వీరేందర్ నాయక్, యం అవినాష్, యం జి యం బ్రాంచ్ ఉపాధ్యక్షులు కోడిపాక కార్తిక్, ఉపాధ్యక్షులు సాల్మా, శాంత కుమారి, సుప్రియ, రాజ్య లక్ష్మి, సరలా రాణి,%చీఫ్రూ% సీనియర్ నాయకురాలు సుధామని, శుభాషిణి,ఆర్గనైజింగ్ సెక్రటరీలు గౌతమ్, అశోక్, సునిల్, విజేందర్ మరియు ఇతర అన్నీ క్యాడర్స్ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వెయ్యి స్థంబాల గుడిలో ప్రత్యేక పూజలు



**హనుమకొండ జిల్లా :** మహా శివరాత్రి సందర్భంగా వెయ్యి స్థంబాల గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు జి. కిషన్ రెడ్డి , స్వాగతం పలికిన వేయి స్తంభాల దేవాలయం ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ, మణికంఠ శర్మ , ఆలయ ఈవో వెంకన్న...


## తెలంగాణ మైనారిటీ గురుకుల కళాశాల, పాఠశాల భవనాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





**హైదరాబాద్ :** హైదరాబాద్ ఇబ్రహింబాగ్‌లో నిర్మించిన తెలంగాణ మైనారిటీ గురుకుల కళాశాల, పాఠశాల భవనాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను, చిత్ర ప్రదర్శనను ముఖ్యమంత్రి పరిశీలించారు.

## నూతన హంగులతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాకతీయుల వేయి స్తంభాల దేవాలయ కళ్యాణమండపం... ఓరుగల్లు ప్రతిష్టాత్మక వేయిస్తంభాల గుడి పునరుద్ధరణ...



# అదుపు తప్పుతున్న నిత్యావసర ధరలు


**న్యూఢిల్లీ,మార్చి8:** దేశంలో ప్రభుత్వాలు అచేతనంగా ఉన్నాయా అన్న అనుమానాలు కలుగు తున్నాయి. ఈ దేశంలో ఏం జరిగినా పట్టించుకోని రీతిలో కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయి. ప్రధానంగా నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నా..ఎక్కడ లోపం ఉందో గుర్తించడం లేదు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు రావడం లేదు. అయితే మార్కెట్లో మాత్రం ధరలు విపరీతంగా పరుగులు పెడుతున్నాయి. ఉల్లిపాయలకు గిట్టుబాటు ధరలు రావడం లేదని రైతులు ఆందోళన చేస్తున్నారు. దిగుమతుల కారణంగానే ఇలా జరుగుతోందని మహారాష్ట్రలో రైతులు ఆందోళనలకు దిగారు. ఉల్లిపాయలకు గగిట్టుబాటు ధరలు లేవని కర్నూలు జిల్లాలో ఆందోళనలు చేస్తూనే ఉంటారు. ఇక ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మిర్చికి గిట్టుబాటు ధరలు రావడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. గుంటూరు తదితర జిల్లాల్లో ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. పసుపు ధరలు గిట్టుబాటు కావడం లేదని నిజామాబాద్ తదితర జిల్లాల్లో రైతులు ఆందోళన చేస్తున్నారు. పండిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించి, దేశానికి అసవరమైన ఉత్పత్తులను పెంచే ప్రయత్నాలు చేయడం లేదు. దేశంలో వరి విపరీతంగా సాగవుతున్నా బియ్యం ధరలు తగ్గడం లేదు. గిట్టుబాటు ధరలు లేవని రైతులు అంటుంటే మార్కెట్లో మాత్రం ధరలు విపరీతంగా పెరిగి ప్రజలు ఆందోళన చెందుతున్నారు. లోపం ఎక్కడో పాలకులు గుర్తించడం లేదు. ప్రజలకు నిత్యావసరాలను తక్కువ ధరలకు అందించే ఏర్పాట్లు చేయడం లేదు. మన వ్యవసాయ భూమలును మన ప్రజలకు అవసరమైన పంటలు పండించేలా మార్చడం లేదు. దేశానికి సమగ్ర వ్యవసాయ విధానం లేకపోవడం వల్లనే ఇలాంటి దుష్ఫలితాలు ఎదుర్కోవాల్సి వస్తోంది. గ్యాస్ ధరలను పెంచి వంటింట్లో అమ్మకు సెగ పెట్టారు. నిత్యావ సర ధరలు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

# ఐటిడిఎ స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియం

**ములుగు,మార్చి8:** ప్రాథమిక స్థాయి నుంచి ఇంగ్లిషు మీడియం పాఠశాలలను నిర్వహించాలని గిరిజన సంక్షేమ శాఖ భావించినా..అది పట్టాలకు ఎక్కలేదు. గతంలో ఇంగ్లీష్ మీడియం ప్రాంభించాలని నిర్ణయించారు. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఐటీడీఏ పరిధిలో ఉన్న ప్రాథమిక పాఠశాలల్లో ఒకటవ తరగతి నుంచి ఇంగ్లిషు బోధన జరపాలని యోచించారు. ఆ మేరకు కసరత్తు చేస్తున్నారని ప్రకటించారు. కానీ అడుగుకూడా ముందుకు పడలేదు. గిరిజన సంక్షేమశాఖ మంత్రి సీతక్క ఈ విషయంలో పట్టుదల చూపాల్సి ఉంది. గిరిపుత్రులకు విద్యారంగంలో చేయూత అందించాలని గిరిజనులు కోరుతున్నారు. గిరిజన ఆవాస ప్రాంతాల్లో ఉన్న గిరిజన ప్రాథమిక పాఠశాలల్లో ఇంగ్లిషు మీడియం కొనసాగించాలని డిమాండ్ ఉంది. జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాలో 104ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాలలు గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నడుస్తున్నాయి.ఇందులో భాగంగా ఆయా పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఇంగ్లిషు బోధనపై మెళకువలు, అవగాహన కల్పించేందుకు శిక్షణ ఇవ్వాలని గతంలో నిర్ణయించారు.గతేడాది విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే ఇంగ్లిషు బోధన జరగనుందని అట్టహాసంగా ప్రకటించారు. ఇందుకోసం ఆయా పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులకు అవసరమైన మెటీరియల్ సమకూర్చడంతో పాటు ఆడియో, వీడియో ద్వారా అవగాహన కల్పిస్తామని తెలిపారు.

# ఆ సినిమాపై బంపర్ ఆఫర్.. మహిళలకు కేవలం రూ.100కే టికెట్

ఉమెన్స్ డే సందర్భంగా మహిళలకు బంపర్ ఆఫర్ ఇచ్చాడు బాలీవుడ్ మిస్టర్ ఫర్ఫెక్ట్ అమీర్ ఖాన్ . తాను నిర్మాతగా వ్యవహరించిన 'లాపటా లేడీస్' సినిమాను ఉమెన్స్ డే సందర్భంగా కేవలం రూ.100లకే థియేటర్‌లో వీక్షించొచ్చు అని తెలిపాడు. ఇక ఈ ఆఫర్ ఈరోజు మాత్రమే.అమీర్ ఖాన్ ప్రోడక్షన్‌లో వచ్చిన తాజా చిత్రం 'లాపటా లేడీస్' . అమీర్ ఖాన్ మాజీ భార్య కిరణ్ రావ్ ఈ సినిమాకు దర్శకత్వం వహించింది. జమ్తారా వెబ్‌సిరీస్ ఫేమ్ స్పర్శ్ శ్రీవాస్తవ్ ఈ మూవీలో హీరోగా నటించగా.. భోజ్‌పురి నటుడు రవి కిషన్ కీలక పాత్రలో మెరిశాడు. ఈ సినిమా మార్చి 1న ప్రేక్షకుల ముందుకు వచ్చి పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతుంది. ముఖ్యంగా ఈ సినిమా చూసిన ప్రేక్షకులు చాలా రోజులకు ఒక మంచి సినిమా చూశామని చెబుతున్నారు. ఇక నేడు ఉమెన్స్ డే సందర్భంగా ఈ మూవీపై ఆఫర్ ప్రకటించాడు అమీర్ ఖాన్ ఈ సినిమాను మహిళలు కేవలం రూ.100 కే చూడవచ్చని తెలిపాడు.ఈ సినిమా కథ విషయానికి వస్తే.. కొత్తగా పెళ్లి అయిన ఓ జంట పెళ్లి అనంతరం ఇంటికి వస్తుండగా మధ్యలో తన భార్య మిస్ అవుతుంది. అయితే ఈ విషయం తెలియక వరుడు తన భార్య అనుకుని వేరే అతడి భార్యను ఇంటికి తీసుకువస్తాడు. తీరా ఇంటికి వచ్చిన చూసిన అనంతరం తన భార్య కాదని షాక్ అవుతాడు. దీంతో తన భార్య పోయిందని పోలీస్ స్టేషన్ లో కంప్లయింట్ ఇస్తాడు. అయితే తన భార్య ఎలా మిస్ అయ్యింది. తన భార్య స్థానంలో వచ్చిన అమ్మాయి ఎవరు. ఆ తర్వాత ఏర్పడిన పరిస్థితులు ఏంటి అనే స్టోరీతో ఈ సినిమా వచ్చింది.2001లో గ్రామీణ ప్రాంతానికి చెందిన ఇద్దరు యువ వధువులు రైలు ప్రయాణంలో తప్పిపోయిన సంఘటన ఆధారంగా ఈ సినిమా




రాగా దాదాపు పన్నెండేళ్ల విరామం తర్వాత ఈ సినిమాతో కిరణ్ రావ్ మెగాఫోన్ పట్టింది. ఆమె చివరగా 2010లో దోబీ ఘాట్ అనే చిత్రానికి దర్శకత్వం వహించింది. ఈ చిత్రం అప్పట్లో ఇంటర్వెల్ లేకుండా తీసిన మూవీగా రికార్డు సాధించింది.



# బ్యాక్ టు బ్యాక్ హిట్స్.. రెమ్యునరేషన్ పెంచేసిన సుహాస్..!


టాలీవుడ్‌లో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ వరుస సక్సెస్‌ను ఖాతాలో వేసుకుంటున్నాడు యువ హీరో సుహాస్. ఇటీవలే అంబాజీపేట మ్యారేజ్ బ్యాండు సినిమాతో సూపర్ సక్సెస్ అందుకున్నాడు. ఈ చిత్రానికి థియేటర్లతోపాటు ఓటీటీలో కూడా మంచి రెస్పాన్స్ వస్తోంది. తాజాగా ప్రసన్నవదనం టీజర్‌తో అందరినీ పలుకరించాడు. మరోవైపు శ్రీరంగనీతులు, ఆనందరావ్ అడ్వంచర్స్ సినిమాలు కూడా ఈ టాలెంటెడ్ హీరో జాబితాలో ఉన్నాయి.కాగా వరుస హిట్స్‌ను ఎంజాయ్ చేస్తున్న సుహాస్ రెమ్యునరేషన్‌కు సంబంధించిన వార్త ఒకటి ఇప్పుడు నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. సుహాస్ తన పారితోషికాన్ని పెంచేశాడని జోరుగా చర్చ నడుస్తోంది. తాజా టాక్ ప్రకారం సుహాస్ ఏకంగా ఒక సినిమాకు రూ.2.5 కోట్లు



డిమాండ్ చేస్తున్నాడట. ఇదే నిజమైతే సుహాస్ రాబోయే రోజుల్లో రెమ్యునరేషన్ విషయంలో లీడింగ్ హీరోల జాబితాలోకి చేరిపోయినా ఆశ్చర్యపోనవసరం లేదంటున్నారు మూవీ లవర్స్.ప్రసన్నవదనం చిత్రంలో పాయల్ రాధాకృష్ణ, రాశీ సింగ్, నందు, వివా హర్ష, నితిన్ ప్రసన్న, సాయి శ్వేత ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అర్జున్ వైకే డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రాన్ని మణికంఠ, ప్రసాద్ సంయుక్తంగా తెరకె క్కిస్తు నా న్రు. విజయ్ బల్గానిన్ కీలక పాత్రలు పోషి స్తున్నారు.ప్రవీణ్ కుమార్ వీఎస్ఎస్ దర్శకత్వంలో సుహాస్ నటిస్తోన్న శ్రీర ంగనీతులు టైటిల్ అనౌన్స్ మెంట్ పోస్టర్ ఆన్‌లైన్‌లో హల్ చల్ చేస్తోంది. ఈ మూవీలో రుహాణీ శర్మ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోందగా.. విరాజ్ అశ్విన్, కేరాఫ్ కంచరపాలెం ఫేం కార్తీక్ రత్నం కీలక పాత్రలు పోసిస్తున్నారు. సుహాస్ మరోవైపు రామ్ పసుపులేటి దర్శకత్వంలో నటిస్తున్న ఆనందరావ్ వస్తోంది.

## ఓదెల 2లో శివశక్తిగా తమన్నా..

### మహాశివరాత్రి స్పెషల్ పోస్టర్ వైరల్




సంపత్ నంది –హెబ్బాపటేల్ కాంబోలో వచ్చిన బ్లాక్ బస్టర్ సినిమా ఓదెల రైల్వే స్టేషన్. ఈ మూవీకి సీక్వెల్ ఓదెల 2 వస్తోందని తెలిసిందే. సీక్వెల్ పార్టులో మిల్కీ బ్యూటీ తమన్నా లీడ్ రోల్ పోషిస్తోంది. ఇటీవలే ఓదెల 2 షూటింగ్‌ను ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం కాశీలో మొదలుపెట్టారు. దీనికి సంబంధించిన ఫొటోలు కూడా నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇవాళ మహాశివరాత్రిని పురస్కరించుకొని మేకర్స్ సరికొత్త అప్‌డేట్‌ను ఫస్ట్ లుక్ రూపంలో అందిoచారు.అందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు.. ఓం నమ: శివాయ.. అంటూ తమన్నా స్పెషల్ లుక్ షేర్ చేశారు. ఇప్పటివరకు గ్లామరస్, స్టైలిష్ రోల్స్‌లో నటించిన తమన్నా ఈ సారి మాత్రం రూట్ మార్చేసింది. ఓదెల 2 సినిమా కోసం శివ శక్తిగా మారిపోయింది. శివశక్తి లుక్ ఇప్పుడు నెట్టింటిని షేక్ చేస్తోంది. ఇందులో తమన్నా మహదేవ్‌కు పరమభక్తురాలిగా, ఓదెల సద్గుణ రక్షకురాలిగా కనిపిం చబోతుందని తెలియజేశారు మేకర్స్ .ఓదెల 2లో వశిష్ఠ ఎన్ సింహా, హరిప్రియ ఇతర ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలపై క్లారిటీ రావాల్సి ఉంది. అశోక్ తేజ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీని సంపత్ నంది టీమ్ వర్క్స్ బ్యానర్, మధు క్రియేషన్స్‌పై తెరకెక్కిస్తున్నారు. ఓదెల 2కు కాంతార చిత్రానికి అదిరిపోయే పెరిగిపోతున్నాయి.

# గర్భాశయ క్యాన్సర్‌తో టీవీ నటి మృతి

బాలీవుడ్ చిత్ర పరిశ్రమలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. టెలివిజన్ నటి డాలీ సోహీ కన్నుమూశారు. ప్రస్తుతం ఆమె వయసు 47. గత కొన్ని రోజులుగా గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ బాధపడుతున్న డాలీ.. నవీ ముంబై అపోలో ఆసుపత్రి చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం తుది శ్వాస విడిచారు. డాలీ సోదరి అమన్‌దీప్ కూడా ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయాన్ని ఆమె కుటుంబ సభ్యులు తెలియజేశారు. గంటల వ్యవధిలోనే ఇద్దరు చనిపోవడంతో డాలీ కుటుంబం తీవ్ర



శోకసంద్రంలో మునిగిపోయింది.డాలీ ఇక లేరు. ఈ తెల్లవారుజామున 4.00 గంటలకు అపోలో ఆసుపత్రిలో తుది శ్వాస విడిచారు. ఆమె గత కొంతకాలంగా గర్భాశయ క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. ఈ క్యాన్సర్ ఊపిరితిత్తులకు వ్యాపించింది. ఈ క్రమంలో ఆరోగ్యం క్షీణించడంతో మేము నిన్న రాత్రి ఆసుపత్రిలో చేర్చాము. అక్కడ చికిత్స పొందుతూ ప్రాణా లు కోల్పో యింది' అని డాలీ సోదరుడు మన్‌ప్రీత్ తెలిపారు. అదే విధంగా మరో సోదరి అమన్‌దీప్ కామెర్ల వెల్లడించారు.

## తెలుగులోకి వచ్చేస్తున్న తమిళ సూపర్ హిట్ మూవీ 'దాదా'.. ట్రైలర్ చూశారా.!




గతేడాది తమిళంలో విడుదలై బ్లాక్ బస్టర్ అందుకున్న చిత్రం దాదా . కోలీవుడ్ యంగ్ హీరో కవిన్ ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రం 2023 ఫిబ్రవరిలో రిలీజై తమిళంలో కోట్లు కొల్లగొట్టింది. కేవలం రూ.4 కోట్లతో రూపొందిన ఈ మూవీ దాదాపు రూ.20 కోట్ల రేంజ్‌లో కలెక్షన్‌లు సాధించింది. ఇక ఈ చిత్రం ఓటీటీకి వచ్చిన అనంతరం అందులో కూడా రికార్డు వ్యూస్ సాధించింది. ఇక భాషతో సంబంధంలేకుండా అన్ని రాష్ట్రాల సినీ లవర్స్ ఈ సినిమాను దాదాపుగా చూసేసారు. అయితే ఈ సినిమాను తెలుగులో విడుదల చేస్తున్న విషయం తెలిసిందే.ఈ సినిమాను తెలుగులో పా..పా.. పేరుతో డబ్ చేయనుండగా.. పాన్ ఇండియా మూవీస్ జేకే ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌పై ఎమ్మెస్ రెడ్డి, శ్రీకాంత్ నూనెపల్లి, శశాంక్ చెన్నూరు సంయుక్తంగా తెలుగులో విడుదల చేస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా తెలుగు వెర్షన్‌కు సంబంధించి ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల చేయగా ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ ట్రైలర్ విడుదల చేశారు.ఇక ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఒకే కాలేజీలో చదివే మణికందన్ (కవిన్ ), సింధు (అపర్ణాదాస్) చాలాకాలంగా ప్రేమలో ఉంటారు. ఇక వారిద్దరి మధ్య సాన్నిహిత్యం కారణంగా సింధుకు ప్రెగ్నెన్సీ వస్తుంది. అయితే ఆ ప్రెగ్నెన్సీ ని.. అబార్షన్ చేయించుకోమని మణికందన్ సలహా ఇస్తాడు. కానీ సింధు అందుకు ఒప్పుకోదు. దాంతో పెళ్లి కాకుండానే సింధుతో పాటు ఆమెకు పుట్టబోయే బాధ్యత మణికందన్‌పై పడుతుంది. ఇక సింధు గురించి మణికందన్ పట్టించుకోకపోవడం అతడి నిర్లక్ష్యం కారణంగా సింధు ప్రాణాలు పోయే పరిస్థితి వస్తుంది. అయితే ఈ క్రమంలోనే సింధుకు బాబు పుట్టగా.. ఆ పిల్లాడిని మణికందన్‌కు వదిలిపెట్టి దూరంగా వెళ్లిపోతుంది సింధు. ఇక ఈ పిల్లాడిని అనాధ ఆశ్రంలో వదిలేసి వదిలించుకుందాం అనుకుంటాడు మణికందన్. ఈ క్రమంలో అతడికి
ఎలాంటి అడ్డంకులు ఎదుర య్యాయి? మణికందన్ నుంచి సింధు దూరంగా ఎందుకు వెళ్లిపోయింది అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.కవిన్, అపర్ణా దాస్ జంటగా నటించిన ఈ సినిమాలో మోనికా చిన్నకోట్ల, ఐశ్వర్య, భాగ్యరాజ, వీటీవీ గణేష్ తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. గణేష్ కె బాబు దర్శకత్వం వహించగా.. జెన్ మార్టిన్ సంగీతం అందించాడు. సినిమా టోగ్రఫీ : ఎళిల్ అరసు కె, ఎడిటర్: కతిరేష్ అళగేశన్.

## విడాకుల రూమర్స్‌కు మరోసారి చెక్..

### నా బాయ్స్‌తో కలిసి ప్రయాణం అంటూ ఫొటో షేర్ చేసిన నయనతార



విడాకుల రూమర్స్‌కు మరోసారి చెక్ పెట్టింది లేడీ సూపర్ స్టార్ నయనతార . భర్త, పిల్లలతో కలిసి విమానంలో ప్రయాణిస్తున్న ఫొటోను తాజాగా షేర్ చేసింది. 'చాలా కాలం తర్వాత నా బాయ్స్‌తో కలిసి ప్రయాణం చేస్తున్నా' అంటూ ఫొటోను ఇన్‌స్టా స్టోరీస్‌లో పెట్టింది. ఈ ఫొటోల్లో నయన్ ఓ కొడుకు, విఘ్నేష్ మరో కొడుకును ఎత్తుకుని ఫొటోలకు ఫోజులిస్తూ కనిపించారు. విడాకుల పుకార్ల మధ్య నయన్ పోస్ట్‌కు ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పోస్ట్ చూసిన నెటిజన్లు 'వావ్.. క్యూట్ ఫ్యామిలీ' అంటూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. ఈ ఒక్కపోస్ట్‌తో విడాకుల రూమర్స్ చెక్ పెట్టినట్లైంది.కోలీవుడ్ క్యూట్ కపుల్స్‌లో నయన్ విఘ్నేష్ జంట ఒకటి. దాదాపు ఏడేళ్ల ప్రేమ అనంతరం వీరిద్దరూ వివాహ బంధంతో ఒక్కటయ్యారు. ఇద్దరు కవల పిల్లలకు కూడా తల్లిదండ్రులయ్యారు. ప్రస్తుతం ఇద్దరూ అటు ప్రొఫెషనల్ లైఫ్‌ను ఇటు ఫ్యామిలీ లైఫ్‌ను లీడ్ చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇద్దరూ ఎంతో అన్యోన్యంగా ఉంటున్న సమయంలో వీరి విడాకుల రూమర్స్ నెట్టింట హాట్ టాపిక్ అయ్యాయి. ఇటీవలే ఇన్‌స్టాగ్రామ్‌లోకి అడు గుపెట్టిన నయన్.. ఉన్నట్టుండి తన భర్త విగ్నేష్ శివన్‌ను అన్ ఫాలో చేయ డంతో అసలు రచ్చ మొద లైంది.దానికి తోడు ఉబికి వస్తున్న కన్నీళ్లు మాత్రమే ఆమెకు సొంతం అంటూ ఒక ఇంగ్లీష్ కొటేషన్ కూడా పెట్టింది. ఇంకేముంది నయనతార విడాకుల వైపు అడుగులు వేస్తోందంటూ సోషల్ మీడియా మొత్తం కోడై కూసింది. దీంతో నయనతార అభిమానులు గందరగోళానికి గురయ్యారు. వాతావరణం వేడిగా మారడంతో నయన్ కల్పించుకోక తప్పలేదు. రూమర్లకు చెక్ పెడుతూ ఇన్‌స్టాలో విఘ్నేష్‌ను ఫాలో అవ్వడం మొదలుపెట్టింది. విఘ్నేష్ కూడా ఆమె ఫొటోను తన ఇన్‌స్టా స్టోరీలో షేర్ చేశారు. దీంతో గాలివార్తలు రాసే రూమర్లవాళ్లంతా నిశ్శబ్దం అయిపోయారు.

Owner, Editor, Printed & Published : Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews@gmail.com, e-mail : gbuchireddy79@gmail.com